
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం 1, అక్టోబర్ 2024 16 పేజీలు



## ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి



2లో..





# బ్లాస్టింగ్‌లతో బీటలు

- క్వారీల్లో తనిఖీలు చేపట్టేందుకు అడుగులు పెట్టేదెలా ?
- ఉన్నతాధికారుల తాకీదుల నుంచి బయటపడేదెలా ?
- తలలు పట్టుకుంటున్న కొందరు అధికారులు
- బ్లాస్టింగ్ మోతలతో దద్దరిల్లుతున్న క్వారీలు
- బీటలు పడుతున్న సమీప గృహాలు

2లో..

భువనగిరి, ప్రభాతవార్త : అమ్యామ్యాలు అందుకుని క్వారీలలో జరిగే అక్రమాలపై తనిఖీలు చేయడానికి అడుగులు పెట్టేది ఎలా అని అక్రమ మైనింగ్‌పై కొరడా ఝుళిపించాల్సిన కొందరు అధికారులు తలలు పట్టుకుంటున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. యాదాద్రి భువనగిరి జిల్లాలో నిబంధనలకు పాతర వేస్తూ అక్రమంగా కొనసాగుతున్న మైనింగ్ వ్యవహారాలపై వరుస వార్త కథనాలతో ఉతికి ఆరేస్తుంది. కోట్లాది రూపాయల విలువ చేసే ఖనిజ సంపద దొడ్డి దారిన మైనింగ్ మాఫియా చేతిలోకి ఎలా చేరుతుంది..? వారికి ఏ స్థాయి అధికారులు ఎలా సహకరిస్తున్నారో అన్న కోణంలో విజిలెన్స్ శాఖ గుట్టుచప్పుడు కాకుండా ఆరా తీస్తుంది.ఇదిలా ఉండగా ప్రధానంగా జిల్లా పరిధిలోని బొమ్మలరామారం, తుర్కపల్లి, పోచంపల్లి మండలాల్లో రోజు రోజుకు మైనింగ్ మాఫియా ఆగడాలు పెరిగిపోతున్నాయే తప్ప పట్టించుకునే నాధుడే కరువయ్యారు. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా ఖనిజ సంపదకు కళ్లెం వేయాల్సిన అధికార యంత్రాంగం ఆలస్యంగా కళ్ళు తెరవడం పట్ల అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### చింతపల్లి మండల కేంద్రంలో
# ఏసిబి దాడులు

- ఏసిబి వలలో చిక్కిన పశు వైద్యాధికారి
- రైతు వద్ద 6వేలు తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న అధికారులు
- ఎసిబి డిఎస్పీ జగదీష్



చింతపల్లి,ప్రభాతవార్త: గేదెల ఆరోగ్య బీమా ట్యాగింగ్ వేసేందుకు ఒక రైతు నుండి లంచం డిమాండ్ చేసి తీసుకుంటుండగా,ఎసిబీ వలలో పశువైద్యాధికారి చిక్కాడు. ఈ సంఘటన నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని నసర్లపల్లి గ్రామానికి చెందిన ..

2లో...



మన ఇసుక వాహనం
...we carry your trust

# కొత్త ఇసుక విధానం అమలు

ప్రభాతవార్త, సూర్యాపేట : రోజు రోజుకు ఇసుక డిమాండు పెరుగుతుంది. ఇల్లు కట్టుకునే వారి సంఖ్య పెరిగింది. గ్రామాల్లో సైతం నూతన ఇళ్ల నిర్మాణం జరుగుతుంది. ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు ఉండాలని అనుకుంటారు. ఈ క్రమంలో ఇళ్ల నిర్మాణము చేపట్టడంతో ఇసుక ధర కొండెక్కటంతో ఇబ్బందులకు గురవుతున్నారు. బయట ట్రాక్టర్ ఇసుక కొనాలంటే ఎనిమిది నుంచి పది వేల రూపాయలు ధర పలుకుతుంది. అందుబాటులో ఇసుక లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. తప్పని పరిస్థితుల్లో అదిక ధరలు చెల్లించి ఇసుకను కొనుగోలు చేయక తప్పడం లేదు.

2లో..

- కసరత్తు ప్రారంభించిన అధికారులు
- మన ఇసుక వాహనం యాప్ తెచ్చిన ప్రభుత్వం
- అమలు చేసేందుకు చర్యలు చేపట్టిన అధికారులు

# బ్లాస్టింగ్‌లతో బీటలు







మొదటి పేజీ తరువాయి

బొమ్మలరామారం, పోచంపల్లి మండలాల పరిధిలో నిర్వహించే క్వారీల్లో కొంతమంది నిర్వహకులు నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కడమే కాకుండా అనుమతి పొందిన ప్రదేశాల్లో మైనింగ్ సంపదను ఒలుస్తుండడంతో పాటు ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారన్న ఆరోపణలు బలంగా ఉన్నాయి. కాగా .. ఖనిజ సంపదన వెలికి తీసేందుకు అనుమతి పొంది జిలెటిన్ (పేలుడు పదార్థాలను) క్వారీ నిర్వహకులు పొందాల్సి ఉంది. వాస్తవంగా క్షేత్రస్థాయిలో మాత్రం అనుమతి పొందిన బ్లాస్టింగ్ పదార్థాలకు రెట్టింపు తెచ్చి అడ్డగోలుగా నిబంధనలకు విరుద్ధంగా బ్లాస్టింగ్ నిర్వహిస్తుండడంతో బాంబుల మోతతో క్వారీలు దద్దరిల్లుతున్నాయని పరిసర గ్రామాల ప్రజలు తమ గోడును సంబంధిత అధికారులకు లిఖిత పూర్వకంగా జిల్లా స్థాయిలో ఫిర్యాదులు చేసుకున్నా ప్రయోజనం లేకుండా పోవడంతో విసిగివేసారి నేరుగా రాష్ట్ర స్థాయిలోని లోకాయుక్తా, మానవహక్కుల కమీషన్‌తో పాటు ఆ శాఖ రాష్ట్ర స్థాయి అధికారులకు విన్నవించుకోవాల్సిన దుస్థితి యాదాద్రి జిల్లాలో కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. అయినా ఉన్నతాధికారుల నుంచి తాకీదులు వస్తున్నప్పటికి మైనింగ్ మాఫియాకు కళ్ళెం వేయాల్సిన అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయకుండా కార్యాలయాలకే పరిమితం అవుతూ ఉన్నతాధికారులకు తప్పుడు గణాంకాలు చేరవేస్తున్నారని సర్వత్రా విమర్శలు వెల్లవెత్తుతున్నాయి. ఇటీవల యాదగిరిగుట్ట మండల పరిధిలోని కొన్ని గ్రామాల్లో ప్రకృతి రమణీయతను దెబ్బతీసే తరహాలో గుట్టల ఆనవాళ్ళు లేకుండా మైనింగ్ సంపదను దోచేసి బొందలుగా, చెరువులుగా మార్చేస్తున్న సంఘటనలు కోకోల్లగా ఉన్నప్పటికి అటువైపు కన్నెత్తి సంబంధిత శాఖల అధికారులు కన్నెత్తి చూడడానికి సాహసం చేయలేకపోయారు. ఇంతటి విలువైన ఖనిజ సంపద అక్రమార్కుల చేతులతో అడ్డదారిలో దారి మల్లుతున్న అందుకు సంబంధించిన కీలక శాఖ



అధికారులు కొరడా జలిపించకపోడమే కాకుండా నామమాత్రపు జరిమానాలు విధిస్తూ కోట్లాది రూపాయల ఆదాయ గండికి అడ్డుకట్ట వేసినట్లు ఉన్నతాధికారుల వద్ద మెప్పు పొందే ప్రయత్నాలు చేస్తున్నారన్న ఆరోపణలు జిల్లాలో గుప్పుమంటున్నాయి. పోచంపల్లి మండలంలో రోజు రోజుకు క్వారీల అక్రమార్కుల ఆగడాలు పెరిగి పోతున్నాయే తప్ప ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయల్టీ మాత్రం ఖనాజాలో చేరడం లేదన్న ఆరోపణలు లేకపోలేదు. ఇప్పటికైనా జిల్లా పరిధిలో నిబంధనలకు తూట్లు పొడుస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడంతో పాటు జనావాసాలకు సమీపంలోనే అనుమతి పొందిన దాని కంటే అడ్డగోలుగా పేలుడు పదార్థాలు ఉపయోగిస్తున్న క్వారీ నిర్వహకులపై కొరడా ఝలిపించి ప్రజల్లో నెలకొన్న భయాందోళనలను తొలగించేందుకు ఏ మేరకు అడుగులు వేస్తారో వేచి చూడాల్సిందే.

## చింతపల్లి మండల కేంద్రంలో ఏసిబి దాడులు



మొదటి పేజీ తరువాయి

..ఇరువురు రైతులు ప్రధానమంత్రి ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ ప్రోగ్రాం స్కీం కింద గేదెల కోసం 10 లక్షల రూపాయల రుణం కింద ఎపిజివిబి చింతపల్లి బ్యాంకు నుండి మంజూరు అయ్యాయి. అయితే గేదెలకు ఆర్యోగ బీమాకోసం పశువైద్యాధికారి జిజె పాల్‌ను ఆ రైతులు కలిశారు.రుణం మంజూరు అయి 15 రోజులు కావస్తున్నప్పటికీ ఫీల్డ్ మీదకి రమ్మని సదరు రైతులు పదే పదే కోరగా ఫీల్డ్ మీదికి వెళ్లి కొనుగోలు చేసిన గేదెలను పరిశీలించి వాటికి ట్యాగులు కూడా వేశారు. అనంతరం ఆరోగ్య బీమా ధ్రువీకరించడానికి నిరాకరించి 8 వేల రూపాయలు డిమాండ్ చేశారు. వెటర్నర్‌ను బ్రతిమిలాడి 6 వేల రూపాయలకు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఆయన 6వేల రూపాయలు ఇస్తామని రైతులు ఒప్పుకున్నప్పటికీ తీసుకోకపోగా , రెండు మూడు రోజుల నుండి వాయిదా వేసుకుంటూ వచ్చారు. ఈ నేపథ్యంలో విసిగిన రైతులు నల్లగొండ ఎసిబి అధికారులను సంప్రదించారు.సోమవారం మండల కేంద్రంలోని పశువైద్య కేంద్రంలో రైతులు 6వేల రూపాయలు ఇస్తుండగా ఏసిబి అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.రైతుల పేర్లు గోప్యంగా ఉంచి అతని ఇంట్లో సోదాలు నిర్వహించి లంచం డబ్బులు సీజ్ చేసి విచారణ అనంతరం పశు వైద్యాధికారి జిజె పాల్‌ను రిమాండ్‌కు తరలించినట్లు ఏసిబి అధికారులు పేర్కొన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా ఏసిబి డిఎస్పీ జగదీష్‌చంద్ర,ఎస్ఐలు వెంకట్‌రావు, రామారావు, సిబ్బంది ఉన్నారు.

# కొత్త ఇసుక విధానం అమలు

ఈ క్రమంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులు చెప్పనలవి కాకుండా ఉంది. ముఖ్యంగా పేద, మధ్య తరగతి కుటుంబాల వారు ఇల్లు నిర్మించుకోవాలంటే వేలకు వేలు పెట్టి ఇసుక కొనుగోలు చేసుకోవాలంటే ఆర్థిక భారం పడుతుంది. దొంగ చాటుగా ఇసుకను తెప్పుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. పలుచోట్ల ఉన్న ఇసుక రిచ్‌ల నుండి గుట్టుచప్పుడు కాకుండా ఇసుక డంపులు ఏర్పాటు చేసుకొని రాత్రికి రాత్రే ఇతర చోట్లకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఒకవైపు గుట్ట చప్పుడు కాకుండా మరోవైపు అధిక ధరలు చెల్లించి ఇసుకను కొనుగోలు చేసుకోవాలంటే ప్రజలకు తలకు మించిన భారంగా తయారైంది. ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన ప్రభుత్వము ప్రవేశపెట్టింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఈ విధానము అమలు జరుగుతుంది. సూర్యాపేట జిల్లాలో ఈ విధానము అమలు చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. నూతన ఇసుక టాక్సీ అమలుకు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలోనే మన ఇసుక వాహనం యాప్‌ను ప్రభుత్వము తీసుకొచ్చింది. ఇసుక సరఫరాకు తాసిల్దార్ కార్యాలయములో ట్రాక్టర్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టారు. గతంలో గుర్తించిన జియో కో ఆర్డినేట్స్‌లో ఇసుక రీచ్‌లను ఏర్పాటు చేసేందుకు జాబితా సిద్ధం చేస్తున్నారు. మన ఇసుక వాహనం విధానము అమలు చేస్తే జిల్లాల్లో ట్రాక్టర్ ఇసుక ధర 1800 రూపాయల నుంచి 2000 వరకు ఉంటుంది. పేద ప్రజలపై భారం తగ్గుతుంది. సూర్యాపేట జిల్లాల్లో సూర్యాపేట, నేరేడుచర్ల, నూతనకల్, తిరుమలగిరి, జాజిరెడ్డిగూడెం, నాగారం, పెన్‌పహాడ్ మండలాల్లో ఎక్కువగా ఇసుక దొరుకుతుంది. ఆయా మండలాల్లో ప్రస్తుతము అధిక ధరలు చెల్లించి ఇసుక కొనుగోలు చేసుకుంటున్నారు. నూతన విధానంతో ఆర్థిక భారం తగ్గనుంది. ప్రజలు నూతన విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు. నూతన విధానము అమలుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించినట్లు సాధ్యమైనది. తొందరలో పకడ్బందీగా అమలుకు చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్క నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాస్తామని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ మేరకు ప్రజాపాలనలో దరఖాస్తులను స్వీకరించారు. ఒక్కొక్క నియోజకవర్గానికి 3500 ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయనున్నందున ఇసుకకు గిరాకీ పెరగనుంది. నూతన ఇసుక విధానంతో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే వారికి ఇబ్బందులు తొలగనున్నాయి.

## సంక్షేమ పథకం వివరించడంలో పబ్లిక్ రిలేషన్స్ కీలకపాత్ర

### జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే



భువనగిరి ప్రభాతవార్త:

రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంలో పబ్లిక్ రిలేషన్స్ పాత్ర చాలా ముఖ్యమని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే అన్నారు. సోమవారం జిల్లా గెజిటెడ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా పౌర సంబంధాల అధికారి పి.వెంకటేశ్వర్లరావు పదవీ విరమణ సన్మాన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం నిరంతరం చేపట్టే అభివృద్ధి పథకాలు, ప్రజల మేలు కోరే సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరించడంలో, వాటి ప్రాముఖ్యతను తెలియచెప్పడంలో పబ్లిక్ రిలేషన్స్ పాత్ర ఎనలేనిదని, జిల్లా యంత్రాంగంతో, మీడియాతో అనుసంధానంగా ఉండి అలాంటి పబ్లిక్ రిలేషన్స్ బాధ్యతను జిల్లా పౌర సంబంధాల అధికారి పి.వెంకటేశ్వరరావు నిర్విఘ్నంగా నెరవేర్చారని అన్నారు.

అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలులో ఉద్యోగులు క్షేత్రస్థాయి నుండి అద్వితీయ పాత్ర పోసిస్తూ జిల్లాను ముందంజలో నిలుపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కె.గంగాధర్, మీడియా ప్రతినిధులు, రాష్ట్ర గెజిటెడ్ ఉద్యోగుల సంఘం ట్రెజరర్ మండడి ఉపేందర్ రెడ్డి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శోభారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జగన్మోహన్ ప్రసాద్, జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

### కొనసాగుతున్న డబల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణ పనులు



ప్రభాతవార్త, సూర్యాపేట :

ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్వినందులాల్ పవార్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జరుగుతున్న ప్రజావాణిలో కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ రోజు మొత్తం 70 విన్నపాలు వచ్చాయని వాటిలో ఎక్కువగా తాసిల్దార్ సూర్యాపేటకు 19, ఆర్డీవో కార్యాలయానికి 8, జిల్లా వెల్ఫేర్ అధికారికి 7, డిపివో కార్యాలయానికి 5 దరఖాస్తులు వచ్చాయని మిగిలిన వివిధ శాఖలకు 31 దరఖాస్తులు అందజేశారని సంబంధిత శాఖలు ప్రజల నుంచి వచ్చిన విన్నపాలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి డబల్ బెడ్‌రూమ్ లబ్ధిదారులను కొంతమంది వారిని అపోహలకు గురిచేస్తూ తప్పు దోవ పట్టించి ప్రతి సోమవారం ప్రజావాణికి తీసుకొని వస్తున్నారని ప్రజలు వారి నమ్మవద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి డబల్ బెడ్‌రూమ్ ఇచ్చి తీరుతామని అక్కడ పనులు జరుగుతున్నాయని అన్ని మౌలిక వసతులు సమకూర్చిన తర్వాత లబ్ధిదారులకు అందజేస్తామని కొంతమంది పని కట్టుకొని డబల్ బెడ్‌రూమ్ లబ్ధిదారులను పక్కదోవ పట్టిస్తున్నారని అట్టి వారిపై త్వరలో చర్యలు తీసుకోకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ రోజు ఎక్కువగా తమ సంతానం తమను పోషించడం లేదని వృద్ధ తల్లిదండ్రులు ఈ రోజు ఎక్కువగా దరఖాస్తు చేసుకున్నారని రెవిన్యూ డివిజనల్ అధికారులు కేసులు నమోదు చేసి అట్టి సంతానంపై చర్యలు కలెక్టర్ ఆర్డీవోలకు తెలిపారు. జాబ్ క్యాలెండర్ ద్వారా నిర్వహించబోయే డిఎస్సీలో ఖాళీగా ఉన్న ఆర్ట్ క్రాఫ్ట్ మ్యూజిక్ పోస్టులను భర్తీ గురించి రాష్ట్రవ్యాప్తంగా ఈ రోజు జరిగే ప్రజావాణి కార్యక్రమాలలో దరఖాస్తు చేస్తున్నామని కలెక్టర్‌కి కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిస్ లత, డీఆర్డిఓ వివి అప్పారావు, డిఫ్ఓ సతీష్ కుమార్, సిపిఓ కిషన్, డియంహెచ్ఓ కోటాచలం, డిఇఓ అశోక్, టీటీడీఓ శంకర్, యెస్సీ అభివృద్ధి అధికారి లత, బీసీ అభివృద్ధి అధికారి అనసూయ, వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, యల్‌డీయమ్ బాపూజీ, డియండబ్ల్యుఇ జగదీష్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలి

*హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 30:*
ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించి తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హాలియా మున్సిపాలిటీ చైర్‌పర్సన్ యడవల్లి అనుపమ నరేందర్‌రెడ్డి అన్నారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా సోమవారం పురపాలక సంఘం కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు, కార్యాలయ సిబ్బందికి వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా పరిసరాల పరిశుభ్రత, తడిచెత్త, పొడిచెత్తను వేరు చేయు విదానాలపై అవగాహన కల్పించారు. అనంతరం వైద్య పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మెడికల్ అఫీసర్ రామకృష్ణ, సీహెచ్‌వో తావునాయక్, వైస్‌చైర్‌పర్సన్ సలహాదారులు పిల్లి అంజనేయులు, కౌన్సిల్ సభ్యులు నల్లబోతు వెంకటయ్య, దేపావత్ ప్రసాద్‌నాయక్, తక్కెళ్లపల్లి సైదులు, మేనేజర్ రషీద్, సూపర్‌వైజర్ సబిత, హెల్త్ అసిస్టెంట్ సైదులు, ఎమ్‌డీ జావిద్, ఏఎన్‌ఎమ్ శ్రీలక్ష్మి, మున్సిపాల్ సిబ్బంది, అశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.




**ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో:** స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా హాలియా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ 1,2 అధ్వర్యంలో ప్లాస్టిక్ రహిత సమాజం కోసం విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ యాదయ్య, ఎన్‌ఎస్‌ఎస్ ప్రొగ్రాం అఫీసర్లు సీహెచ్ రాజు, డాక్టర్ కాంతయ్య, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే కోమటిరెడ్డి నిరంరత కృషి



: మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

**చౌటుప్పల్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** మునుగోడు నియోజవకర్గ విద్యుత్ సమస్యలను పరిష్కరించడం కోసం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నాడని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. లక్కారంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చౌటుప్పల్‌కు రూ.15 కోట్ల నిధులు మంజూరు చేసి విద్యుత్ రంగ సమస్యలను పరిష్కరించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలోని 20 వార్డుల నుంచి విద్యుత్ సమస్యలు కౌన్సిలర్స్, పార్టీ అధ్యక్షుల నుంచి తీర్మానాల పత్రాలను ఈ సందర్భంగా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బ్లాక్, మండల, మున్సిపల్ కమిటీల అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనా రెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహాగౌడ్, కౌన్సిలర్లు ఉబ్బు వెంకటయ్య, కొయ్యడ సైదులు, కాసర్ల మంజుల శ్రీనివాస్‌రెడ్డి, పోలోజు అనిల్‌కుమార్, బండమీది మల్లేశం, అంతటి బాలరాజు, బొడిగె అరుణ బాలక్రిష్ణ, సందగళ్ల విజయ సతీష్, దొనకొండ కృష్ణ, పాశం శ్రీను, లందగిరి యాదయ్య, మలిగె మల్లేశం, ఆవుల ఏసు, ఊడుగు వెంకటేశం, పోలోజు గోవర్ధన్, చింతల సాయిలు, మొగుదాల రమేష్, ఎండి.హన్ను, కొండూరి వెంకన్న, కేతరాజు అచ్చయ్య, బొబ్బిల మురళి, చామకూర యాద్యయ, రావుల స్వామి, టి.రవి, పోలోజు శ్రీనివాసచారి, ఎండి.ఎజాజ్‌పాషా, సంతోష, అయిలయ్య, నాగేష్, బాలరాజు, శంకర్, వర్కాల రాము, అతహార్‌పాషా, జనార్ధన్, శ్రీకాంత్, గణేష్, దయాకర్‌రెడ్డి, వెంకటేశం, ఊదరి నర్సింహా, బాతరాజు యాదయ్య, బొమ్మిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.

# ఫౌండేషన్ కోర్సు ప్రారంభోత్సవ వేడుకలు

**2024 బ్యాక్‌కు చెందిన 1ఎ ఎంబిబిఎస్, బిఎస్సీ నర్సింగ్, ఎంఎస్సీ నర్సింగ్ విద్యార్థు**

**బీబీనగర్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** బీబీనగర్‌లోని ఎయిమ్స్‌లో ఫౌండేషన్ కోర్సు ప్రారంభోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. 2024 బ్యాచ్‌కు చెందిన 1ఎ ఎంబిబిఎస్, బిఎస్సీ నర్సింగ్, ఎంఎస్సీ నర్సింగ్ విద్యార్థుల కోసం ఫౌండేసన్ కోర్సులను సోమవారం ఎయిమ్స్‌లో లెజెండరీ డాక్టర్ ఎకె.మహాపాత్ర, వైస్ చాన్సులర్, ఎస్ఓఎ యూనివర్సిటీ, భువనేశ్వర్‌ల సమక్షంలో వేడుకలను ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎయిమ్స్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ డా॥వికాస్ బాటియా, డీన్ రీసెర్చ్ సంగీత సంపత్, మెడికల్ సూపరిండెంట్ డా॥అభిషేక్ అరోరా, రిజిస్ట్రార్ డా॥అపర్ణలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వికాస్ బాటియా చేసిన ప్రేరణాత్మక ప్రసంగం చాలా స్పూర్తిదాయకంగా నిల్చింది. డా॥ఎకె.మహాపాత్ర ఈ సందర్భంగా తన కెరీర్‌లో తనకున్న గొప్ప జ్ఞానాన్ని, అనుభవాలను,





సవాళ్లను పంచుకున్నారు. విద్య యొక్క నాణ్యత, రోగుల సంరక్షణ, పరిశోధన కార్యక్రమాలపై అంతర్జాతీయ ప్రమాణాలను ప్రధానంగా ఈ సందర భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా॥అపర్ణ, డా॥ అభిషేక్ అరోరా, డా॥జార్జ్ డి సౌజా తదితరులున్నారు.

# కండరాల క్షీణిత బాధితులకు నిత్యవసర సరుకుల అందజేసిన ఎసిపి మధుసూదన్‌రెడ్డి

*చౌటుప్పల్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త*



కండాల క్షీణత కలిగిన వారిని ఆదుకోవడం కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలని చౌటుప్పల్ ఎసిపి పటోళ్ల మధుసూదన్‌రెడ్డి అన్నారు. కండాల క్షీణత వ్యాధి అవగాహణ మాసం సందర్భంగా వారికి తన సొంత నిధులతో సమకూర్చిన రూ.2 వేల విలువచేసే నిత్యవసర సరుకులను సోమవారం ఎసిపి కార్యాలయం ముందు వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ పోలీస్ ఇన్స్‌పెక్టర్ మన్మదకుమార్, పోలీసు అధికారులు, సిబ్బంది, సొసైటీ అధ్యక్షులు కత్తుల బాలక్రిష్ణ తదితరులున్నారు.

# ఎంబిబిఎస్‌లో ఫ్రీ సీటు సాధించిన సాధించిన సంస్థాన్ విద్యార్థినీ

*సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారయణపురం మండల కేంద్రానికి చెందిన ఇడుకుళ్ల సురక్షితం-సరితల కుమార్తె ఇడుకుళ్ల గాయత్రి ఎంబిబిఎస్‌లో ఓపెన్ కేటగిరీలో రాష్ట్ర స్థాయిలో 536 మార్కులు సాధించి 2500 ర్యాంకు సాధించి ఉచిత ప్రవేశం పొందారు. పటాన్ చెర్వులోని మహేశ్వర మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా గాయత్రి ఉత్తమ ప్రతిభ కనపర్చి ఎంబిబిఎస్ సీటు సాధించడం పట్ల ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ గాయత్రిని అభినందించారు.




# గడ్డి ట్రాక్టర్ కింద పడి ఒకరు మృతి

*చౌటుప్పల్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలం లింగారెడ్డిగూడెం వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్‌పై వెల్తున్న గుండ్ల గణేష్(40) ప్రమాదవశాత్తు కింద పడి మృతి చెందినుట్ల చౌటుప్పల్ పోలీస్ ఇన్స్‌పెక్టర్ మన్మదకుమార్ తెలిపారు. మందోళ్లగూడెంకు చెందిన అభినందన రెడ్డి ట్రాక్టర్‌ను తీసుకుని చౌటుప్పల్‌కు వస్తుండగా అతివేగం ప్రమాదానికి కారణమని పోలీసులు ప్రాధమిక అంచనాకు వచ్చారు. మృతుడు ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం జిల్లా బలిజపేట మండలం, గంగారం గ్రామానికి చెందిన వాడని, మందోళ్లగూడెంలో కోళ్ల ఫారంలో కార్మికుడిగా పనిచేస్తూ జీవనం సాగించేవాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు.

# మల్కాపురం రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

*చౌటుప్పల్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త*





చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామ శివారులో జాతీయ రహదారిపై ఐఓసిఎల్ ముందు ఆదివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మోటార్ సైకిల్ ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో మోటార్ సైకిల్‌పై వెళ్తున్న క్రషర్ మిల్లులో కార్మికులుగా పనిచేస్తున్న ఒరిస్సా రాష్ట్రానికి చెందిన రాజు కిషోర్ సింగ్(39), బసోత బాగుడి(21)లు తీవ్ర గాయాలకు గురై మృతి చెందారు. మనీష్ కుమార్ వర్మ(23) తీవ్ర గాయాలకు గురయ్యాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# డిఎస్సీ ఫలితాల్లో జిల్లా టాపర్‌గా సంస్థాన్ విద్యార్థినీ

*సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రానికి చెందిన గుర్రం చంద్రకళ డిఎస్సీ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనపర్చి యాదాద్రి భువనగిరి జిల్లా టాపర్‌గా నిల్చారు. మండల కేంద్రానికి చెందిన గుర్రం నర్సింహా-మణెమ్మ దంపతులకు చెందిన చంద్రకళ సోమవారం ప్రకటించిన డిఎస్సీ ఫలితాల్లో వంద మార్కులకు గాను 83 సాధించి జిల్లా మొదటి స్థానంలో నిల్చారు. ఆమె ప్రతిభ పట్ల పలువురు పట్టణ వాసులు అభినందనలు తెలిపారు.

# లాటరీల పేరుతో మోసపోవదు : ఎస్.ఐ

**హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 30:** దసరా పండుగను పురస్కరించుకొని కొంత మంది వ్యక్తులు లాటరీ పేరుతో కొన్ని గ్రామాల్లో ప్రజలను మోసం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అలాంటి వాటిని నమ్మవద్దని హాలియా ఎస్.ఐ. సతీష్‌రెడ్డి ప్రజలకు సూచించారు. అలాంటి వారిపై చట్టపసరమైన చర్యలు తీసుకుంటామని అక్రమ మార్గంలో 100, 200,99, 51 రూపాయలు కొట్టు మేకను పట్టు అని మభ్యపెట్టి దందా చేస్తున్నారని, తెలంగాణ ప్రభుత్వం లాటరీలను నిషేదించిందని ఇలాంటి వారి గురించి మాదృష్టికి తీసుకువస్తే చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

# స్వచ్ఛ కోదాడగా తీర్చిదిద్దేందుకు సహకరించాలి

*కోదాడ ప్రభాతవార్త:*

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యంగా ఉంటామని, కోదాడ పట్టణాన్ని స్వచ్ఛ కోదాడగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల అన్నారు. సోమవారం స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ కార్యాలయం నుండి రాజీవ్ చౌరస్తా వరకు మున్సిపల్ సిబ్బంది, కళాశాల విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్వచ్ఛమైన గాలి, నీరు భవిష్యత్ తరాలకు అందించాలంటే ప్రతి ఒక్కరూ పచ్చదనాన్ని పెంపొందిస్తూ పరిశుభ్రతను పాటించాలన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగంతో కలిగే అనర్థాలను వివరించారు. పట్టణ ప్రజలు చెత్త ఎక్కడపడితే అక్కడ పడేయకుండా చెత్త సేకరణకు వచ్చే మున్సిపల్



సిబ్బందికి తడి, పొడి చెత్తను వేరు వేరుగా చేసి అందజేయాలని కోరారు. ఈ సందర్భంగా కోదాడను స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దడం అందరి బాధ్యత అంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కమిషనర్ రమాదేవి, యాదగిరి, వీరయ్య, మున్సిపల్ సిబ్బంది, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.




# చిత్రలేఖన పోటీలో ప్రథమ బహుమతి

*నడిగూడెం,సెప్టెంబర్30,ప్రభాతవార్త :*



ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన వంశీ, ప్రథమ బహుమతిని గెలుచుకున్నారు. సోమవారం ప్రిన్సిపల్ విజయ్ నాయక్, లెక్చరర్లు వంశీకు ప్రశంసాపత్రాన్ని అందజేసి అభినందించారు. జ్ఞాపికను కూడా అందజేశారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు పాల్గొన్నారు.

# చిత్తశుద్ధితో పనిచేస్తేనే గుర్తింపు

*నడిగూడెం,సెప్టెంబర్30,ప్రభాతవార్త :*



మండల కేంద్రమైన నడిగూడెంలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న దుర్గాప్రసాద్ పదవి విరమణ సందర్భంగా సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో వీడ్కోలు సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు ఆయనను పట్టుశాలువాతో ఘనంగా సన్మానించారు. ఎంపీడీవో సయ్యద్ఇమామ్ మాట్లాడుతూ ... చిత్తశుద్ధితో పనిచేస్తేనే గుర్తింపు లభిస్తుందని అన్నారు. దుర్గాప్రసాద్ అందరిని కలుపుకుపోతూ గ్రామాభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని అన్నారు. మూడు దశాబ్దాలుగా పంచాయతీరాజ్ శాఖలో వివిధ హోదాలలో పనిచేసి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని అన్నారు. సర్వీసు కాలంలో తనకు సహకరించిన వారందరికి దుర్గాప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తహసిల్దార్ సరిత, మాజీ సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి, మాజీ ఎంపీటీసీ గుండు శ్రీనివాస్, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే ఉద్యమానికి వెన్నుముక

*నడిగూడెం,సెప్టెంబర్30,ప్రభాతవార్త :*



నిజమైన కార్యకర్తలే ఉద్యమానికి వెన్నుముకలు అని మండల ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బాణాల అబ్రహం అన్నారు. మండలంలోని శ్రీరంగాపురం గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు బందారు గురవయ్య మృతిపట్ల సోమవారం గ్రామంలో ఏర్పాటు చేసిన సంతాప సభలో ఆయన మాట్లాడారు. నీతి నిజాయతీగా ఎమ్మార్పీఎస్‌లో పనిచేసి సమస్యల పరిష్కారానికి ఉద్యమించారని అన్నారు. ఆయన మృతి తీరనిదని అన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు శ్రీను, వీరబాబు, నాగేశ్వరరావు, నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# తమ్మినేని రమేష్ ఆశయాలను సాధిద్దాం

*కోదాడ ప్రభాతవార్త:*



కామ్రేడ్ తమ్మినేని రమేష్ ఆశయాలను సాధించడమే ఆయనకిచ్చే ఘన నివాళి అని కోదాడ మండల సిపిఐ కార్యదర్శి బత్తినేని హనుమంతరావు అని కోదాడ మండల సీపీఐ కార్యదర్శి బత్తినేని హనుమంతరావు అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని తమ్మర గ్రామంలో రమేష్ నివాస గృహమునందు ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులుర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. రమేష్ కుటుంబం కమ్యూనిస్టు పార్టీలో ఉండి గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేశారని ఆయన గుర్తు చేశారు. రమేష్ మృతి పార్టీకి తీరనిలోటున్నారు. రమేష్ ఆశయాలను సాధించడమే ఆయనకు మనం ఇచ్చే ఘన నివాళి అన్నారు. తమ్మర గ్రామ శాఖ కార్యదర్శి మాతంగి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బొల్లు ప్రసాదు, దొడ్డా వెంకటయ్య, కొండా కోటేశ్వరరావు, నిడిగొండ రామకృష్ణ, రాయపూడి కాటమ రాజు, సీతారామరాజు, కుటుంబ సభ్యులు, తమ్మినేని హనుమంత రావు, భ్రమరాంబిక, ప్రభాకర్, గిరిజ, సరోజినమ్మపాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

*కోదాడ ప్రభాతవార్త:*



ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు. సోమవారం మండల పరిధిలోని కొత్తగూడెం మంలి తండా గ్రామాల నుండి అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నట్టు ఆయన తెలిపారు. ఇసుకను రవాణా చేసిన వారిపై ట్రాక్టర్ల యజమానులపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

# హక్కులను సద్వినియోగం చేసుకోవాలి

*మునగాల ప్రభాతవార్త:*



పౌర హక్కులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ, ఆర్ఐ రామారావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని రేపాలా గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో పౌర హక్కుల దినోత్సవ గ్రామ సభ నిర్వ్హఇంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కుల వివక్షత గురించి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు గురించి, బాల్య వివాహాల గురించి అందరిని స్కూల్‌కు పంపు విషయమై, రెండు గ్లాస్ సులు పద్ధతిపై పూర్తి అవగాహన కలిగించారు. పూర్వకాలం మాదిరిగా వివక్షత చూపితే చర్యలు తప్పవు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్‌దయాల్, ఏఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి బ్రాహ్మరెడ్డి, మండలం కార్పొరేషన్ స్పెషల్ అధికారి నాగేందర్, గ్రమాస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ప్రారంభం

*నడిగూడెం,సెప్టెంబర్30,ప్రభాతవార్త :*

నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ నమోదుకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. సోమవారం ఓటర్ నమోదు ప్రక్రియ ప్రారంభం అయ్యి నవంబర్ 6వ తేదీ వరకు కొనసాగుతుంది. నవంబర్ 23న ఓటర్ ముసాయిదా జాబితాను ప్రకటిస్తారు. ఆ తరువాత అభ్యంతరాలను స్వీకరించి డిశంబర్ 30న తుది జాబితాను ప్రకటిస్తారు. గతంలో ఓటు హక్కు కలిగిన వారితో పాటు కొత్త వారు కూడా ఓటు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ మేరకు ఉపాధ్యాయులు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో ఓటు నమోదు చేసుకోవచ్చు.

# బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

**కోదాడ ప్రభాతవార్త:**బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించుకుందామని మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల అన్నారు. సోమవారం బాలుర ఉన్నత పాఠశాల నందు పట్టణ మహిళలు బతుకమ్మ ఆడెందుకు జరుగు తున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 2వ తారీకు నుంచి 9వ తారీకు



వరకు జరిగే బతుకమ్మ వేడుకలకు మున్సిపాలిటీ తరపున పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల నందు అన్ని ఏర్పాట్లును చేస్తున్నట్లు తెలిపారు. ఏర్పాట్లలో ఎటువంటి లోపాలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కమిషనర్ రమాదేవి, కౌన్సిలర్లు యాదగిరి, వంటిపులి శ్రీను, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బోధనేతర సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

*నడిగూడెం,సెప్టెంబర్30,ప్రభాతవార్త :*

కస్తూరిభాగాంధీ విద్యాలయాల్లో పనిచేస్తున్న బోధనేతర సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని మండల బీజేపీ అధ్యక్షుడు దున్న సతీష్ కోరారు. చాలిచాలని వేతనాలతో ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. నెలకు రూ.26వేలు వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. యేండ్ల తరబడి కాంట్రాక్ట్ పద్ధతిపై పనిచేస్తున్న వారికి సమస్యలు ఇబ్బందులకు గురి చేస్తున్నాయని అన్నారు. పాఠశాలల నిర్వహణకు సంబంధించి అహర్నిశలు కృషి చేస్తున్న వారిన్యాయమైన సమస్యలను పరిష్కరించాలని సతీష్ కోరారు.

# రేషన్ డీలర్లకు గౌరవ వేతనం ప్రకటించాలి

-దిగుమతి హమాలీ ప్రభుత్వమే భరించాలి
-రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి

నల్లగొండ, సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త):
రేషన్ డీలర్లకు మేనిఫెస్టోలో పెట్టిన విధంగా గౌరవ వేతనం ప్రకటించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పారెపల్లి నాగరాజు, ప్రధాన కార్యదర్శి వైదు ్యల సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎంఎల్ఎస్ పాయింట్ల పట్టి ్కలో ఎలక్ట్రానిక్ వే బ్రిడ్జిలు ఏర్పాటు చేయాలన్నారు. 10లక్షల ఇన్సూరెన్స్ అమలు చేయాలి. హెల్త్‌కార్డులు ఇవ్వాలని పేర్కొన్నారు. దిగుమతి హమాలీ ప్రభుత్వమే భరించాలన్నారు. ఒక శాతం తరుగు ఇవ్వాలి. ప్రతి నెల ఈపాస్ నుండి తొలగించి తాత్కాలిక, ద్వాక్రా గ్రూప్ వారికి లేదా కుటుంబానికి దుకాణాలను పర్మినెంట్ చేయాలని పేర్కొన్నారు. డీలర్ చనిపోతే దహన సంస్కారాలకు రూ.50వేల రూపాయలు ఇవ్వాలన్నారు. కరోనా మహమ్మారితో చనిపోయిన డీలర్లకు ఎటువంటి



నియమ నిబంధనలకు డీలర్‌షిప్ ఇవ్వాలని, గ్రామాలలో, పట్టణాలలో ప్రభుత్వ స్థలంలో రేషన్ దుకాణం నిర్వహణకు స్థలం కేటాయించాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన 20పైసల కమీషన్ నుండి రా ష్ట్ర ప్రభుత్వం వాటా 10పైసలు ఏప్రిల్ 2022 నుండి నవంబర్ 23వరకు ఏరియర్స్ విడుదల చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఎంఈవోకు సన్మానం


హాలియా, (ప్రభాతవార్త). సెప్టెంబర్ 30:



అనుముల మండల విద్యాధికారిగా బాధ్యతలు నిర్వహించి బదిలీపై మిర్యాలగూడ మండల విద్యాధికారిగా వెళ్లిన లావూరి బాలునాయక్‌ను తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం టీపీయూఎస్ అనుముల మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రశిక్షన కోకన్వీనర్ గుర్రం ప్రభాకర్‌రెడ్డి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రేణుకుంట్ల రాజశేఖర్, గుర్రం సత్యనారాయణరెడ్డి, మండల బాధ్యులు సుధాకర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, అక్కయ్యబాబు తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల

నల్లగొండ, సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త):



నల్లగొండ మండలం కంచనపల్లి మాజీ సర్పంచ్ మన్నె కృష్ణార్జునరెడ్డి తండ్రి మన్నెరెడ్డి మరణించడంతో నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి సోమవారం ఆయన అంత్యక్రియల్లో పాల్గొని వారి భౌతికదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో లోడంగి గోవర్ధన్, నారెడ్డి కృష్ణారెడ్డి, నారగోని నరి ్సంహ్మా, స్థానిక నాయకులు కొప్పోలు విమలమ్మ, విజయలక్ష్మి, మర్రి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కౌన్సిలర్ రామకృష్ణ పుట్టినరోజు వేడుకలు

నాగార్జునసాగర్ 30 (ప్రభాతవార్త



నాగార్జునసాగర్ నందికొండ మున్సిపల్ 9వ వార్డు కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి సోమవారం రామకృష్ణ పుట్టినరోజు వేడుకలను హిల్ కాలనీ ఎమ్మెల్యే నివాసంలో ఘనంగా నిర్వహించారు. రామకృష్ణ పుట్టినరోజు వేడుకలకు ముఖ్య అతిథిగా నాగార్జునసాగర్ ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి ఆర్కేకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో భాగంగా శాలువాతో సన్మానించారు. అనంతరం జిల్లా జడ్పీ మాజీ వైస్ ఛైర్మెన్ కర్నాటి లింగారెడ్డి రామకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బ్లాక్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, నందికొండ మున్సిపల్ ఛైర్మెన్ తిరుమలకొండ అన్నపూర్ణ ఘనంగా శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. యువజన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు పగడాల నాగరాజు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. నందికొండ మున్సిపల్ వైస్ ఛైర్మెన్ ముఖ్య సలహాదారులు ఆదాసు విక్రమ్ పట్టణ యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎర్రబోయిన సురేష్, బాలాజీ, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మద్దాల భాను, కాసీం, పార్టీ సీనియర్ నాయకులు తదితరులు కౌన్సిలర్ రామకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

కోదాడ (ప్రభాతవార్త):



గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బీజేపీ యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రౌతు కళ్యాణ్ సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వస్తే ప్రతి నిరుద్యోగికి రూ.4వేల నిరుద్యోగ భృతితో పాటు ఖాళీగా ఉన్న రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాదికాలం కావస్తున్నా నేటికి అమలు చేయకుండా నిరుద్యోగులను మోసం చేస్తున్నాడన్నారు. వెంటనే ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్‌చేశారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో భాజపా యువమోర్చా ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## టైలరింగ్ వర్కర్స్ సమ్మె విరమణ

హాలియా, (ప్రభాతవార్త). సెప్టెంబర్ 30:



హాలియాలో పీస్ వర్క్ రేట్లు పెంచాలని కోరుతూ గత నాలుగు రోజులుగా టైలరింగ్ వర్కర్స్ అధ్యక్షులు శంకర్ ఆధ్వర్యంలో వర్కర్స్ యూనియన్ సమ్మె చేయడం జరిగింది. సోమవారం వర్కర్స్ డిమాండ్‌లను హాలియా టైలరింగ్ ఓనర్స్ అసోసియేషన్ అంగీకరించడంతో సమ్మెను విరమించారు. కార్యక్రమంలో హాలియా టైలరింగ్ ఓనర్స్ అధ్యక్షులు ఐటిపాముల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మిషిని యాదగిరి, కోశాధికారి ఏ.జరాము, గౌరవాధ్యక్షులు గడ్డం రమణయ్య, అదిమూల అంజనేయులు, కొంగరి రవి, గడ్డం కృష్ణ, చైతన్యనాయక్, శ్రీను, హరిబాబు, వెంకన్న, ఏడుకొండలు, సతీష్, శ్యాం, కరుణాకర్, నాగమల్లేషం, శివ, శేఖర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కష్టే ఫలి అని నిరూపించిన ఉపాధ్యాయుడు

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త



విద్యను బోధించడం పట్ల తనకున్న తపనను కొనసాగిస్తూ ప్రైవేటులో అధ్యాపక వృత్తిని చేపడుతూనే ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన డిఎస్సీలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు నార్కట్‌పల్లికి చెందిన పానుగంఢ రాఘవేంద్ర. మండల కేంద్రంలోని చేతన పాఠశాలలో ఉపాధ్యాయునిగా పని చేస్తూ డిఎస్సీ పరీక్షల్లో భౌతిక శాస్త్రం విభాగంలో జిల్లాలోనే 3వ ర్యాంకు సాధించారు. కష్టపడితే ఫలితాలు సాధించడం సుసాధ్యమని ఆయన నిరూపించారు.కాగా జిల్లాలోనే 3వ ర్యాంకు సాధించినందుకు గాను తోటి ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.

## డీఎస్సీ ఫలితాల్లో ఎస్‌జీటీలో 6వ ర్యాంకు

హాలియా, (ప్రభాతవార్త). సెప్టెంబర్ 30:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం విడుదల చేసిన డీఎస్సీ ఫలితాల్లో హాలియాకు చెందిన మేకల ప్రశాంతి రాజశేఖర్‌యాదవ్ నల్లగొండ జిల్లాలో ఎస్‌జీటీ పోస్ట్‌లో 6వ ర్యాంకు సాధించింది. 2018 నుంచి డీఎస్సీ కోసం నిరంతరం కష్టపడుతున్న తను నేడు విడుదల చేసిన ఫలితాల్లో 6వ ర్యాంకు సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేసింది. ఆమె ర్యాంకు సాధించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## పదవ విరమణ పొందిన ఉపాధ్యాయునికి సన్మానం

హాలియా, (ప్రభాతవార్త). సెప్టెంబర్ 30:



తిరుమలగిరి సాగర్ మండలం రాజవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులుగా పని చేసి నేడు పదవీ విరమణ పొందిన కరుముల దామోదర్‌రెడ్డికి టీపీయూఎస్ అనుముల మండల శాఖ అధ్వర్యంలో సోమవారం హాలియాలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అనుముల మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి, రాష్ట్ర ప్రశిక్షణ కన్వీనర్ గుర్రం ప్రభాకర్‌రెడ్డి, అనుముల మండల అధ్యక్ష, కార్యదర్శులు రేణుకుంట్ల రాజశేఖర్, గుర్రం సత్యనారాయణరెడ్డి, సుధాకర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, అక్కయ్యబాబు, శకుంతల తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తం కుమార్ తండ్రికి ఘన నివాళి

కోదాడ (ప్రభాతవార్త):
భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి పురుషోత్తం రెడ్డికి సోమవారం ఈవీఆర్ విద్యాసంస్థల వ్యవస్థాపక సభ్యుడు గింజల రమణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు వెంపటి వెంకటేశ్వర్‌రావు, పందిరి నాగిరెడ్డిలు నివాళులు అర్పించి, ఉత్తంకుమార్ రెడ్డిని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



# ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతు రుణమాఫీ చేయాలి

...నెల్లికంటి సత్యం

**చండూరు,30సెప్టెంబర్,ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రతి రైతుకు 2లక్షల రుణమాఫీ చేయాలని సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయం మాదగోని నరసింహ భవనంలో నిర్వహించిన సిపిఐ మునుగోడు నియోజకవర్గ స్థాయి జిల్లా కార్యవర్గ సభ్యులు,ప్రజా సంఘాల సమావేవేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకార ఎలాంటి కటాఫ్ తేదీ లేకుండా ప్రతి రైతుకు 2లక్షల రుణమాఫీ చేయాలని,రైతు బంధుడబ్బులు రైతు ఖాతాలో జమచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చాలామంది రైతులు రుణమాఫీ కాక బ్యాంకుల చుట్టు తిరుగుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర ధరలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం అయ్యిందని అన్నారు.సిపిఐ చండూరు మండల కార్యదర్శి నలపరాజు సతీష్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో



సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.అంజాచారి,నలపరాజు రామలింగయ్య, బొల్గూరి నరసింహ, రామచంద్రయ్య, తీర్పారి వెంకటేశ్వర్లు,జిల్లా పార్టీ కౌన్సిల్ సభ్యులు ఈదుల భిక్షంరెడ్డి,చాపల శ్రీను, సూదానబోయిన రమేష్, భాస్కర్, బూడిద సురేష్,తదితరులు పాల్గొన్నారు.




## వన్నె తగ్గని స్వర్ణకారుడు లక్ష్మయ్య

చండూరు,30సెప్టెంబర్,ప్రభాతవార్త:



స్వర్ణకార వృత్తికే గౌరవం తీసుకొచ్చిన వ్యక్తి ,తన వ్యక్తిత్వానికి వన్నెలు అద్దిన వ్యక్తి మద్దోజు లక్ష్మినారాయణచారి అని చండూరు మున్సిపాలిటి చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న అన్నారు.సోమవారం చండూరులో జరిగిన మద్దోజు లక్ష్మినారాయణ చారి సంస్మరణ సభలో ఆయన పాల్గొన్నారు. స్వర్ణకార సంఘం ప్రథమ అధ్యక్షుడిగా చండూరు స్వర్ణకారులకు ఎనలేని సేవలను అందించారని అన్నారు.తను ప్రత్యేకంగా పెంచుకున్న మీసాలను గుర్తిస్తూ ప్రజలందరూ మీసాల లక్ష్మయ్య అని పిలిచేవారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మద్దోజు నాగరాజు, శివరాజు, కటకం రమేష్,బోడ శ్రీనివాసులు, మాదగోని శ్రీనివాసులు, బోడ లవకుమార్,చండూరు విశ్వబ్రాహ్మన సంఘాల ప్రముఖులు పాల్గొన్నారు.

## సిసిఐ కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి

..రైతు సంఘం రాష్ట్ర కమిటి శ్రీశైలం



**చండూరు రూరల్,30సెప్టెంబర్,ప్రభాతవార్త:** ప్రతి నియోజకవర్గ కేంద్రంలో, పాత తాలూకా కేంద్రంలో పత్తి సిసిఐ కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని రైతు సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. చండూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పత్తి సిసిఐ కొనుగోలు కేంద్రాలు గ్రామాలకు కమీన్‌దారులు, దళారులు ప్రవేశించి ప్రారంభంలో ఉన్న ధరను గుంటూరు పత్తి కొనుగోలు కమీషన్ దారులు సిండికేట్ అయ్యి 7400రూపాయల 5500 వరకు ధరను తగ్గించారని అన్నారు. తేమ పేరుతో అదనంగా 10నుండి 15 కిలోల తూకం వేస్తున్నారని,ఇంకా అదనంగా తూకం వేసి రైతులను దోపిడీ చేస్తున్నారని అన్నారు.పెరుగుతున్న లేబర్ చార్జీలు మేస్త్రీమామూలుతో రైతుమీద భారం పడుతుందని ,దోపిడీదారులను నుండి రైతాంగాన్ని కాపాడాలంటే ప్రతి నియోజకవర్గంలో సిసిఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్య ధళారులనుండి రైతాంగాన్ని రక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనుంజయగౌడ్, సిఐటియు సీనియర్ నాయకులు చిట్టిమల్ల లింగయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఇటుకల బట్టీలను తొలగించాలని ప్రజావాణిలో ఫిర్యాదు

చింతపల్లి,30సెప్టెంబర్,ప్రభాతవార్త:



నసర్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఇటుక బట్టీలను తొలగించాలని గ్రామస్తులు సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా బట్టీలు నిర్మాణాలు చేస్తూ భూమిని చదును చేయడానికి బ్లాస్టింగ్‌తో రాళ్లు పగులగొడుతున్నారని , బ్లాస్టింగ్ వల్ల బట్టీల పక్క రైతు పొలంలోపడి వరి చేనుకు నష్టం వాటిల్లుతుందని ,గ్రామ పరిధిలో ఉన్న ఇటుకబట్టీలను తొలగించాలని గ్రామ ప్రజలు కోరారు. ఇటుక బట్టీలను ఊరికి దగ్గరలో పెట్టడంవల్ల పొగ రావడంతో నసర్లపలిల్లి గ్రామ ప్రజలు అనారోగ్యానికి గురికావడం జరుగుతుందని కావున బట్టీలను ఆపాలని వినతి పత్రంలో కోరుతూ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో నసర్లపల్లి మాజి ఎంపిటిసి చెట్టుపల్లి కిష్టమ్మ,రాములు,మాజి ఉపసర్పంచ్ నల్ల కాశయ్య,బిజెపి మండల సీనియర్ నాయకులు తోడేటి రవి, నల్ల అంజయ్య, సురేందర్,వెంకటరమణ,పల్లె సైదులు,నసర్లపల్లి ప్రజలు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళణం

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త*

నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో ఉన్న నలంద ఉన్నత పాఠశాల పూర్వవిద్యార్థుల అపూర్వ సమ్మేళణం నిర్వహించుకుని తమ గురువులను పూజించి,పూర్వ స్నేహితులను ఆప్యాయంగా కలుసుకుని ఆనందంగా గడిపారు పూర్వ విద్యార్థులు.2002-2003 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం స్థానిక ఎస్.ఎల్.ఆర్ ఫంక్షన్ హాల్లో ఎంతో ఘనంగా నిర్వహించుకున్న సమ్మేళణంలో అప్పటి తమ గురువులు ఏలారపు సత్యనారాయణ, పుచ్చకాయల వెంకట రెడ్డి, వంగాల జానయ్య, ఉమారాణి, నుస్రత్ అలీ, కట్ట నర్సింహ్మా, రావుల సైదులు, లింగ ప్రసాద్, వంగాల శ్రీనివాస్ రెడ్డిలను విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మా నించి మొమెంటోలను అందించి వారి ఆశర్వాదాలను తీసు కున్నారు. అనంతరం ప్రస్తుతం తమ జవితాలలో సాధించిన విజయాలు, ఎదుర్కొంటున్న సవాళ్ళ గురించి తమ తమ స్నేహితులతో పంచుకుని



అందరూ సంతోషంగా ఆనందోత్సాహాలతో గడిపారు.కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గుంటోజు రమేశ్, ప్రతికంఠం ప్రేమ్ చందర్ రాజు, నడింపల్లి స్వరూపరాణి, మారుతి రుద్రమ్మ, పేర్ని సతీష్, వడిగుంట రాము, బొబ్బలి మధు, జొన్నలగడ్డ రాజశేఖర్ రెడ్డి, జంగమల్ల రాజు, బోయపల్లి శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మండల విద్యాధికారి తరి రాములు ఘన సన్మానం

పెద్దవూర, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:



మండల విద్యాధికారిగా పనిచేయుచున్న తరి రాములు మరల పెద్దవూరకే మండల విద్యాధికారిగా నియామకం అయిన సందర్భంలో వారిని పీఆర్‌టీయుఎస్ పెద్దవూర మండలశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార క్రమంలో పెద్దవూర మండల అధ్యక్ష, ప్రధాన కార్యదరు ్శలు దండ వీరారెడ్డి, శిగ మహేష్‌లు, పీఆర్‌టీయు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వెంకటేశ్వర్‌రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు దేవేందర్, దుర్గాప్రసాద్, జిల్లా కార్యదర్శి నరేందర్, మండల అసోసియేట్ అధ్యక్షుడు పాపిరెడ్డి, మండల కార్యదర్శి రూప, లక్ష్మిప్రభ, రమాదేవి, ఎంఆర్‌సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బధిరుల ఆశ్రమ పాఠశాలలో జన్మదిన వేడుకలు

కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:



కొండమల్లేపల్లి మండల పరిధిలో చిన్నఅడిశర్లపల్లి గ్రామంలోని బుడ్డోని తండాకు చెందిన ముడావత్ నరసింహ మంజుల పెద్ద కుమారుడు ముడావత్ సిద్ధూ నాయక్ పుట్టిన రోజు సందర్భంగా పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో గల బధిరుల ఆశ్రమ పాఠశాలలో చిన్నారుల మధ్య కేకు కట్ చేసి వారికి భోజనం ఏర్పాటు చేశారు. అనంతరం బాబు తల్లిదండ్రులు మాట్లాడుతూ కుటుంబ సభ్యులు అందరం కలిసి చిన్నారులతో పుట్టిన రోజు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, తండా వాసులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో ఐదు దరఖాస్తులు



**చిట్యాల, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:** మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్య క్రమంలో భాగంగా సోమవారం ప్రజల నుండి ఐదు దరఖాస్తులు వచ్చినట్లు ఎంపిడివో జయలక్ష్మి తెలిపారు. అందులో రెవిన్యూ శాఖకు సంబం ధించిన 1, పంచాయతీరాజ్ శాఖ 2, చిట్యాల మున్సిపాలిటీ సంబంధించి 1, వ్యవసాయ శాఖకు సంబంధించి ఒకటి దరఖాస్తు వచ్చినట్లు ఆమె తెలిపారు. వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లు ఆమె వివరించారు.

# ఉత్తమ పనితీరుతోనే మన్ననలు



చిట్యాల రూరల్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త: విధి నిర్వహణలో అంకితభావం, ఉత్తమ పనితీరుతోనే గుర్తింపు లభిస్తుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని జెడ్పి ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు సుంకర పద్మజ సోమవారం ఉద్యోగ విరమణ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పూల మాలలు, శాలువాలతో ఆమెను సత్కరించి, ప్రోత్సాహకంగా షీల్డును అందించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తాను విధుల్లో చేరే సమయం పదవీ విరమణ తేదిని నిర్ణయించబడుతుందని తాను నిర్వర్తించే విధి నిర్వహణ, అంకితభావం జీవితాంతం తీపి జ్ఞాపకాలుగా మిగిలిపోతాయన్నారు. ఉపాధ్యాయుడు విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ముందుంటారని పదవీ విరమణ చేసిన పద్మజ ఎంతో మంది ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దారన్నారు. విద్యార్థులు జీవితంలో ఉన్నతంగా ఎదిగినప్పుడు వారిని చూసి తల్లిదండ్రుల కంటే ఎక్కువగా ఆనందించేది ఉపాధ్యాయు లేనని, ఆ ఆనందం మాటల్లో వర్ణించలేనిదన్నారు. ఆమె పని తీరును కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి మర్రి జలేందం రెడ్డి, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం శ్రీధర్, రిటైర్డ్ హెచ్ఎం తాటి చంద్ర మౌళి, ముద్దసాని వెంకటరమణరెడ్డి ఆవుల జానయ్య, నీలకంఠం నరేష్, బుంగపట్ల తిమ్మయ్య, గుజ్జరి యాదగిరి, ఉపాధ్యాయులు లుకేందర్‌రెడ్డి, యశోదర రెడ్డి, కైలాసం, లచ్చిరెడ్డి, యాదగిరి, రవీందర్, యుగంధర్‌రెడ్డి, బ్రహ్మయ్య, విజయలక్ష్మి, శ్రీనివాస్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.




## అంజిరెడ్డికి స్మారక స్థూపానికి సిపిఎం నాయకుల నివాళి

చిట్యాల రూరల్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:



చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకుడు, కామ్రేడ్ గడ్డం అంజిరెడ్డి 18వ వర్థంతిని చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి స్మారక స్థూపానికి ఆ పార్టీ రాష్ట్ర కమిటి సభ్యుడు బొంతల చంద్రారెడ్డి పూలువేసి నివాళులర్పించారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి నిస్వార్థంగా పేద ప్రజల కోసం పనిచేసిన నాయకుడు కామ్రేడ్ అంజిరెడ్డి అని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గడ్డం సత్తిరెడ్డి, సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యుడు మల్లం మహేష్, మండల కార్యదర్శి అరూరి శ్రీను, మండల కమిటి సభ్యులు నెల్లికంటి నరసింహ, గ్రామశాఖ కార్యదర్శి పంది నరేష్, నాయకులు శాంతి వెంకటరామయ్య, అరూరి శంభయ్య, పోలగోని సత్తయ్య, దేశబోయిన లింగస్వామి, బొంతల నర్సిరెడ్డి, గడ్డం రామకృష్ణారెడ్డి, గడ్డం చంద్రారెడ్డి, గడ్డం నర్సిరెడ్డి, ఏరుగొండ బసవయ్య, దాసరి బిక్షం, లింగయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్యత

### ఆసరా ఫౌండేషన్ అధ్యక్షుడు మేడి హరికృష్ణ




**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ అన్నారు. చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో కలిసి గ్రామంలో చెత్తను సేకరించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వల్ల పర్యా వరణానికి నష్టం కలుగుతుందని, ప్రతి ఒక్కరు ప్లాస్టిక్‌ను ఉపయోగించ వద్దని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు పరిసరాల పరిశుభ్రతగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామకార్యదర్శి పరమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పందిరి రమేష్, సూర్యప్రకాష్, ఏఎన్ఎం నాగరాణి, సరిత, జ్యోతి సంస్థ సభ్యులు అంజనపల్లి శివసాయి, సైదులు, లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని తహశీల్దార్‌కు వినతి పత్రం

చిట్యాల, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:



వరి ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులను దళారుల నుండి కాపాడాలని సిపిఎం రైతు సంఘాల జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, ఐతరాజు నరసింహులు స్థానిక తహశీల్దార్ కృష్ణా నాయక్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. పంటల సీజన్‌లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు కమీషన్ ఏజెంట్లు, దళారులు తక్కువ రేట్లకు అమ్ముతూ తూకంలో మోసాలకు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు లడ్డే రాములు, రూపని ఇద్దయ్య, శిరసు హనుమయ్య, సిపిఎం మండల నాయకులు గుడిసె లక్ష్మినారాయణ, కోనేటి రాములు, రుద్రారపు బిక్షం, రాములు, లింగయ్య, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

## విద్యార్థులలో మార్పు కోసం నూతన విద్యా విధానం

చిట్యాల, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:



విద్యార్థులలో మంచి మార్పులు తీసుకొని రావడానికి నూతన విద్యా విధానంతో అమలుపరిచి విద్యార్థులలో ప్రతిభ వెలికి తీయడానికి ఉపయోగపడుతుందని డిసిసి సెక్రటరీ కొమ్ము శ్రీనివాస్ ఎఎంఓ రామచంద్రయ్య నాయక్ సైదా నాయక్‌లు అన్నారు. సోమవారం నేషనల్ అచీవ్మెంట్ సర్వే టెస్టును పరిశీలించారు. స్థానిక జెడ్పి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అంతటి సత్తయ్య, ఉపాధ్యాయులు మంజుల, సుధాకర్‌రెడ్డి, బాదం భిక్షపతి, బోయ శ్రీనివాసులు, జయకాంత్, జాన్ కిషోర్, ప్రవళికలు ఉన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులు నిల్

కేతేపల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:



కేతేపల్లి మండలంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులు రాలేదని ఎంపిడివో బి. శ్రీనివాస్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ నాగలక్ష్మి, ఎంఈవో రాజేంద్రప్రసాద్, ఏఈ పిఆర్ అశోక్, ఏఈ మమత, ఏఈ ట్రాన్స్‌కో గాబ్రియేల్, ఏపియం యాదమ్మ, ఏపిఓ సురేందర్, మెడికల్ సూపర్వైజర్ పాల్గొన్నారు.

## షుగర్, బిపి లేని సమాజం కావాలి : ఎంపిడివో శ్రీనివాస్

కేతేపల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:



కేతేపల్లి రైతు వేదికలో సోమవారం పోషణ మాసం ప్రోగ్రాం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. చిరు ధాన్యాలు అయిన కొర్రలు, రాగులు, అందుకొర్రలు, జొన్నలు ఇవి ఎక్కువ మనం ఆహారంగా తీసుకోవాలి, షుగర్ బిపి లేని సమాజం కావాలని కేతేపల్లి ఎంపిడివో బి. శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ అర్చన, ఏపిఎం యాదమ్మ తెలిపారు. అంగన్వాడీ సెంటర్ హాజరు శాతం పెరగాలని సెంటర్ లోపల శుభ్రంగా ఉండాలని సెంటర్ 5 మొక్కలు పెట్టుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ కళావతి తెలిపారు.

## గ్రామపంచాయతీ సిబ్బందికి వైద్య పరీక్షలు

కేతేపల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:




కేతేపల్లి పిహెచ్‌సిలో స్వచ్ఛత మీసేవా 2024 కార్యక్రమంలో భాగంగా ఈరోజు గ్రామపంచాయతీ సిబ్బందికి వైద్య పరీక్షలు మందులు పంపిణీ కార్యక్రమంలో ఎంపిడివో, ఎంపిఓ, డాక్టర్, ఏఈ మూసి, పంచాయతీ కార్యదర్శి పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు. మొత్తం 25 మందికి పరీక్షలు నిర్వహించారని మండల వైద్యాధికారి డా. అర్చన తెలిపారు.

## సాయమ్మ మృతి పట్ల సంతాపం తెలిపిన నాయకులు

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన మేడి సున్నం సాయమ్మ అనారోగ్యంతో అకాల మరణించారు.ఆమె మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు గ్రామ మాజి ఉపసర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డి మరియు స్థానిక నాయకులు.నివాళులు అర్పించిన వారిలో నంద్యాల మధు, మేడి శ్రీనివాస్ , సూర అశోక్, ఇంద్రకంటి ఈశ్వర్, మేడి శివ తదితరులు ఉన్నారు.



# ధాన్యం నిల్వపై రైతులు అవగాహన పెంచుకోవాలి

### - జాయింట్ డైరక్టర్ మరియాదాస్

*గరిడేపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త*



రైతులు పండించిన ధాన్యాన్ని నిల్వ చేసుకునే విషయంలో అవగాహన పెంచుకోవాలని జాతీయ మొక్కల ఆరోగ్య పరిరక్షణ సంస్థ జాయింట్ డైరక్టర్ డాక్టర్ ఏ.మరియాదాస్ కోరారు. మండలంలోని గడ్డిపల్లి కెవికెలో సోమవారం జరిగిన డబ్ల్యూడిఆర్ఏ(వేర్ హౌజ్ డవలప్‌మెంట్ రెగ్యులేటరీ యాక్టు), ఎన్ డబ్ల్యూఆర్( నెగోషియబుల్ వేర్ హౌస్)పై రైతులు, వ్యాపారులు,పప్పు మిల్లు యజమానులకు ఒకరోజు అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. రైతాంగం పండించిన ధాన్యాన్ని నిల్వ ఉంచుకోవాల్సిన పరిస్థితులలో గిడ్డంగులలో నిల్వ చేసుకుని అధిక లాభాలు పొందవచ్చున్నారు. నెగోషియబుల్ వేర్ హౌస్ రిసిప్ట్ అంటే ఏమిటి దాని ద్వారా రైతులు ఎలా లబ్ధిపొందవచ్చు అనే అంశాలపై ఆయన వివరించారు. దీంతో పాటు పంటలలో ఎలుకల యాజమాన్యంపై తెలిపారు. కెవికె ఇన్‌చార్జ్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డి.నరేష్ మాట్లాడుతు రైతులు ధాన్యం నిల్వలో తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఆహార ధాన్యాలు కాపాడుకోవచ్చున్నారు. రైతుల సరైన జాగ్రత్తలు తీసుకోకుంటే 10 నుంచి 30 శాతం ధాన్యం చీడపురుగులు,ఎలుకల వల్ల నష్టం వాటిల్లుతుందని తెలిపారు. ధాన్యం నిల్వలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగివుండాలని కోరారు. నిల్వ ఉంచే సమయంలో ఉపయోగించే హెర్మటిక్ బ్యాగ్‌ల ఉపయోగాలపై వివరించారు. కెవికెలోని సస్యరక్షణ శాస్త్రవేత్త ఆదర్శ్ మాట్లాడుతు రైతలు ధాన్యం నిల్వ చేసుకునన సమయంలో ఎలక్ట్రానిక్ నేగోషియబుల్ వేర్ హౌస రిసిప్ట్ తీసుకునే విషయంపై అవగాహన కల్పించారు. ఈరిసిప్ట్ ద్వారా రైతులు గోదాంలో నిల్వ ఉంచుకోవడమే కాకుండ రుణ సదుపాయం కూడా ఉంటుందన్నారు. ఈరిసిప్ట్ ద్వారా రైతులు తమ ధాన్యాన్ని ఆన్‌లైన్‌లో అమ్ముకోవచ్చని తెలిపారు.అనంతరం నేరేడుచర్ల మండల కేంద్రంలో ఉన్న వేర్ హౌసింగ్ కార్పోరేషన్ గిడ్డంగులను రైతులతో కలిసి సందర్శించారు. కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు నరేష్, ఆదర్శ్, కిరణ్, సిఎచ్ నరేష్, వివిధ గ్రామాలకు చెందిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నవరాత్రి మహోత్సవాలకు ముస్తాబైన శ్రీవిజయ దుర్గ ఆలయం

### - 12 వసంతాల మహోత్సవాలకు భారీ ఏర్పాట్లు చేసిన కమిటి

*నేరేడుచర్ల సెప్టెంబర్ 30 ప్రభాతవార్త*





విజయవాడ కనకదుర్గ ఆలయంలో పోలి ఉండే విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ నిర్వహించని విధంగా శ్రీదేవి శరన న్నవరా త్రుల మహోత్స వాలు, 12 వసంతాల ఉత్స వాలు నేరేడుచర్లలోని శ్రీవిజయదుర్గ ఆలయంలో అక్టోబర్ 3 నుండి 12 వరకు నిర్వహించడానికి ఆలయ కమిటి ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లను చేస్తున్నారు. ఇప్పటికే ఆలయానికి రంగులు వేయడం పూర్తి చేశారు. ఆలయ నుండి స్థానిక ప్రధాన కూడలి వద్దకు విద్యుత్ దీపాల అలంకరణ, మైక్‌సెట్‌లను ఏర్పాటు చేస్తున్నారు. నవరాత్రుల్లో ప్రతినిత్యం త్రికాల పూజలు, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకములు, జపఅనుస్ఠానములు, కుంకుమార్చనలు, 3న నీరాజన మంత్ర పుష్ప ములు, తీర్థప్రసాద వినియోగాలు, 5న శ్రీనింబ మహాలక్ష్మి సమేత శ్రీఅశ్వద్ధ నారాయణస్వామి శాంతి కళ్యాణ మహోత్స వం, 6న 12వ వార్షికోత్స వం సందర్భంగా మహాకుంభాభిషేకం, 8న సామూహిక అర్చనలు, 9న సరస్వతి పూజ, మహా అన్నదానం, 10న సద్దుల బతుకమ్మ సందర్భంగా పెద్ద సాంప్రదాయ బతుకమ్మ కు ఆకర్షణీయమైన బహుమతులు, లక్కి మహిళ డ్రా 11న చండీ సప్తశతి హోమం, 12న దసరా సందర్భంగా శమీ పూజ మహోత్స వం, 13న అమ్మవారి ఉత్స వమూర్తి ఊరేగింపులో ప్రత్యేక బాణసంచా నాగసర్పము, మల్లె పందిరి, జపాన్‌రింగ్, ఈతచెట్టు, స్విచ్ గుడ్లు, స్విచ్ లైట్లు అబ్బాయిలు, ఆకాశ దీపాల, వివిధ రకాలబాణసంచాలు కాల్చనున్నారు.

# సూర్యాపేటలో ఎలాంటి కూల్చివేతలు ఉండవు

### కాంగ్రెస్ పేదల ప్రభుత్వం

### ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్న టిఆర్ఎస్

### విలేకరుల సమావేశంలో పటేల్ రమేష్ రెడ్డి వెల్లడి

*ప్రభాతవార్త, సూర్యాపేట :*

సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఎటువంటి కూల్చివేతలు వుండవని ప్రజలు భయపడవలసిన అవసరం లేదని టిపిసిసి ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. సోమవారం నాడు ఆయన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, పేదల ఇళ్లు కూల్చివేత జరగదని అన్నారు. సూర్యాపేటకు హైడ్రాతో సంబంధంలేదని, హైడ్రా కేవలం ఓఆర్ఆర్ లోపల మాత్రమే పనిచేస్తుందని అన్నారు. జిల్లాలతో హైడ్రాకు సంబంధం లేదని సూర్యాపేటలో ఎఫ్టీఎల్ బఫర్ జోన్‌ల సర్వే చేయమని ప్రభుత్వం నుండి ఆదేశాలు లేవని అన్నారు. బిఆర్‌యస్ నాయకులు కావాలని ప్రజలను తప్పుదోవ పట్టించి భయానికి గురిచేస్తున్నారని పేదలు భయపడవలసి అవసరం లేదని, వారికి కాంగ్రెస్ పార్టీ అండగా వుంటుందని చెప్పారు. భవిష్యత్తులో హైదరాబాదులో వరదల వచ్చినప్పుడు కాలనీలు మునికిపోకుండా వుండడానికి హైడ్రా చెరువుల పరిరక్షణ కార్యక్రమం చేపట్టిందని అన్నారు. సూర్యాపేటలో పేదల ఇళ్ల కూల్చివేతలు వుండవని, సద్దల చెరువు, పుల్లారెడ్డి చెరువులకు ఇప్పటికే చెరువు కట్టల నిర్మాణం జరిగిందని, చెరువు కట్టల బయట జరిగిన నిర్మాణాలు కూల్చడం జరగదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్‌రెడ్డి పేదల సంక్షేమం కోసం పనిచేస్తున్నారని, సూర్యాపేటలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం రేషన్ కార్డుల మంజూరు చేస్తామని చెప్పారు. మూసి నది పరివాహక ప్రాంతంలో ఇళ్లు కోల్పోయిన వారికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం డబల్ బెడ్‌రూం ఇండ్లు ఇస్తుందని అన్నారు. సూర్యాపేట ఏరియా ఆసుపత్రిని 1000 పడకల ఆసుపత్రిగా మారుస్తామని అన్నారు. సూర్యాపేటలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ, రోడ్ల నిర్మాణం చేస్తామని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత సద్దుల చెరువు సుందరీకరణ, పార్క్‌ల నిర్మాణం కోసం పది కోట్ల రూపాయలు కేటాయించినట్లు చెప్పారు. ఉర్లుగొండ దేవాలయ అభివృద్ధి కోసం 3 కోట్ల రూపాయలు, పిల్లలమర్రి శివాలయం అభివృద్ధి కోసం రెండున్నరకోట్ల రూపాయలు కేటాయించినట్లు చెప్పారు.



# 40 ఫీట్ల రోడ్డు వెడల్పు తగ్గించడానికి అందరూ లీడర్లే

*మోత్కూర్ ప్రభాతవార్త:*



మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా 40 ఫీట్ల రోడ్డు వెడల్పును గత ప్రభుత్వం ఉన్నప్పుడు ఆచరణలోకి తీసుకొని పకడ్బందీగా చేపడితే ప్రభుత్వం మారిన తర్వాత మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో అధికార పార్టీకి చెందిన నాయకులు కొంతమంది 35 ఫీట్లకు కౌన్సిలర్ అని 38 ఫీట్లకు మాది జాతీయ పార్టీ అని కొంతమంది 35 ఫీట్లకు అధికార పార్టీ మాజీ అధ్యక్షుని పేరు చెప్పుకొని ఏకంగా ఒక వ్యాపారి 34 ఫీట్లకే వెనక్కు జరగడాన్ని మోత్కూర్ పట్టణ ప్రజల పురప్రముఖులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. సామాన్య ప్రజలను బెదిరించి అమాయకులను బెదిరించి 40 ఫీట్లకు వెనక్కి నెట్టే మున్సిపల్ కమిషనర్ పాలకవర్గం అధికార పార్టీ పేరు చెప్పుకొని మున్సిపల్ చైర్మన్ అనామకును చేసి కరెంటు పోలను 35 ఫీట్లకు ఉంచుకోవడం మరికొంతమంది డ్రైనేజీని 34 ఫీట్లకే కుదించడం ఎంతవరకు సమంజసమని పలువురు విమర్శిస్తున్నారు. చట్టం అందరికీ సమానంగా ఉండాలి కానీ ఇది ఎక్కడి న్యాయం అని, పేదవాడికి వ్యాపారస్తులకు ఒక న్యాయం అధికారంలో ఉన్న పార్టీ నాయకులు ఒకరకంగా కేంద్ర పార్టీ పేరు చెప్పి ఒక ఆయన బెదిరించి వెనక్కు తగ్గకపోవడం పట్టనట్టు మున్సిపల్ పాలకవర్గం కమిషన్ ఉండటం ఇదెక్కడి న్యాయమని పలువురు ఆరోపిస్తున్నారు. విశ్వాసంగా ప్రజలు నమ్మి ఓటు వేస్తే వాటిని తుంగలోకి తొక్కి ఎవరిష్టరాజ్యంగా వారు మున్సిపల్ రోడ్డు వెడల్పు వ్యవహారంలో వ్యవహరించడం పలువురు విశ్వ వ్యక్తం చేస్తున్నారు. ప్రజలందరికీ ఒకే న్యాయం చేయాల్సిన పాలకవర్గం కూడా ఏకంగా వారే వెనుకకు జరగకుండా రోడ్డు వెడల్పుకు సహకరించకపోవడాన్ని ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. అంతేకాకుండా ఏం మొఖం పెట్టుకొని మళ్ళీ ప్రజల మధ్యకు మున్సిపల్ ఎన్నికల్లో వస్తారని విమర్శిస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వాధికారులు రాజకీయ నాయకులకు బెదిరింపులకు వినకుండా సమాన న్యాయంతో రోడ్డు వెడల్పును కొనసాగించాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రజావాణి సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

### -జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే

*భువనగిరి ప్రభాతవార్త:*



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా త్వరిత గతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 55 దరఖాస్తులను స్వీకరించారు. అందులో రెవెన్యూ శాఖ 35, జిల్లా ఎంప్లాయిమెంట్ 7, జిల్లా పంచాయతీ అధికారి 6, జిల్లా వ్యవసాయ శాఖ 2, మున్సిపాలిటీ, శిశు సంక్షేమ, అటవీ, కో-ఆపరేటివ్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖల నుండి ఒక్కొక్కటి చొప్పున వచ్చాయి. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్, జిల్లా ముఖ్య కార్య నిర్వహణ అధికారి శోభారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, కలెక్టరేట్ పరిపాలనాధికారి జగన్మోహన్ ప్రసాద్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ రవికుమార్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సాధ్యమైనంత త్వరగా పెండింగ్ కేసులు క్లియర్ చేయాలి

### ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలి

### ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి పోలీస్ అధికారులు, సిబ్బంది పనిచేయాలి

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త** జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారులతో నిర్వహించిన నెలవారి నేర సమీక్షా సమావేశంలో పెండింగ్ కేసులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి, గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్‌తో పూర్తి పారదర్శకంగా చేయాలని అన్నారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలని అన్నారు. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని అన్నారు. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్ స్టేషన్ మేనేజ్‌మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. అవసరమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు. ఫంక్షనల్ వర్టికల్స్ పటిష్ట అమలుపరుస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతమైన సేవలు అందజేస్తూ సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా గ్రామాలలో సిసి టీవిలు




ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రమాదాలు జరగకుండా ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్‌లు నిర్వహించాలని అన్నారు. జిల్లాలో దొంగతనాలు జరగకుండా పగలు రాత్రి సమాయల్లో పెట్రోలింగ్‌లు చేస్తూ ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని పాత నేరస్థుల కదలికలపై నిఘా పెడుతూ విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అసాంఘీక కార్యకలాపాలు గంజాయి, జూదం, అక్రమ ఇసుక, పిడిఎస్ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోని నియంత్రించాలని అన్నారు. ప్రతి ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉంటూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలని తెలియజేశారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రాములునాయక్, ఎస్‌బి ఎస్పీ రమేష్, నల్గొండ డిఎస్పీ శివరాంరెడ్డి, మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖరరాజు, దేవరకొండ డిఎస్పీ గిరిబాబు, డిసిఆర్బి డిఎస్పీ సైదా, సైబర్ క్రైమ్ డిఎస్పీ లక్ష్మినారాయణ, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# గ్రామాలలో ప్రజలకు రక్షిత మంచినీరు, పారిశుద్ధ్యం, ప్రభుత్వ సంస్థల నిర్వహణపై చేయాల్సిన బాధ్యత జిల్లాస్థాయి అధికారులకు ఉంది



నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త

గ్రామాలలో ప్రజలకు రక్షిత మంచినీరు, పారిశుద్ధ్యం, ప్రభుత్వ సంస్థల నిర్వహణపై చేయాల్సిన బాధ్యత జిల్లాస్థాయి మొదలుకొని గ్రామస్థాయి అధికారుల వరకు ఉందని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. గ్రామాలలో శానిటేషన్ కార్యక్రమాన్ని మండల ప్రత్యేక అధికారులు రెగ్యులర్‌గా నిర్వహించేలా చూడాలని వచ్చేవారం శానిటేషన్‌తో పాటు, మొక్కలపై ఆడిట్ నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. గ్రామాలలో నూటికి నూరు శాతం పని జరిగేలా మండల ప్రత్యేక అధికారులు పనిచేయాలని బాగా పనిచేస్తున్న వారికి చేయూతగా తామంతా ఉంటామని తెలిపారు. పల్లె ప్రకృతి వనాలు ప్రభుత్వ సంస్థలు, రహదారులకు ఇరువైలా అన్నిటిలో తప్పనిసరిగా మొక్కలు ఉండాలని శానిటేషన్‌తో పాటు పిచ్చి మొక్కలు తొలగించాలని అలాగే వన మహోత్సవం కింద చేపట్టిన మొక్కలు పెరగాలని అన్నారు. ఆశా వర్కర్లు గ్రామాల్లో సక్రమంగా పనిచేయాలని, జ్వరాలు వచ్చినప్పుడు తనిఖీ చేసి మందులు ఇవ్వడమే కాకుండా ప్రసవాలపై దృష్టియ సారించాలన్నారు. పై అన్ని అంశాలన్నిటిని వచ్చేవారం నాటికి స్పష్టమైన మార్పు రావాలన్నారు. గ్రామస్థాయిలో గ్రామస్థాయి అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా గ్రామాలలో పనిచేయాలని విధులకు డుమ్మా కొడితే సహించేది లేదని హెచ్చరించరు. అలాగే రక్షిత మంచినీటి సరఫరా, పారిశద్ధ్యం, ప్రభుత్వ సంస్థల నిర్వహణ సక్రమంగా ఉండాలని అన్నారు. ఈ విషయంలో ఎవరు నిర్లక్ష్యం వహించిన సహించమని హెచ్చరించారు. ప్రజా ఫిర్యాదుల స్వీకరణలో భాగంగా నాయ్యబద్ధంగా ఉన్న ఫిర్యాదులను అప్పటికప్పుడే పరిష్కరించాలని మండల ప్రత్యేక అధికారులు తప్పనిసరిగా వారంలో ఒకసారి వారికి కేటాయించిన మండలాలకు వెళ్లాలని చెప్పారు. ప్రత్యేక అధికారులు, జిల్లా, మండలస్థాయి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చేవారం మండల స్థాయి పిటిషన్లపై ఆర్డివోలతో సమీక్షిస్తానని ఆయన తెలిపారు. ప్రతి ఒకరికి ఆధార్ కార్డు ఉన్నట్టుగానే ప్రతి కుటుంబానికి ఒక డిజిటల్ కార్డు ఇవ్వాలన్నా ప్రభుత్వం పైలెట్ పద్ధతిన అమలు చేసేందుకు ఉద్దేశించిన కుటుంబ డిజిటల్ కార్డు వివరాల సేకరణపై జిల్లా అధికారులు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ చెప్పారు. ఈ సోమవారం (74) మంది ఫిర్యాదు దారులు వారి ఫిర్యాదులను సమర్పించారు. అదనపు కలెక్టర్ శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డిఎఫ్ఓ రాజశేఖర్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్ తదితరులు ఈ కార్యక్రమాలకు హాజరయ్యారు.

# పదవీ విరమణ పొందిన ఎస్ఐని సత్కరించిన జిల్లా ఎస్పీ

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త

నల్లగొండ జిల్లా స్పెషల్ బ్రాంచ్ నందు విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఎస్ఐ శంకరయ్యను సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ఘనంగా సత్కరించి వారి చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో 40 సంవత్సరాల పాటు పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించి పూర్తి ఆరోగ్యంతో నేడు పదవి విరమణ పొందడం అభినందనీయమని అన్నారు. తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని తెలిపారు. భవిష్యత్తులో ఏ విధమైన సమస్యలు తలెత్తినా వెంటనే తమను సంప్రదించాలని వారికి తెలియజేశారు. అనంతరం పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబాల ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన అన్ని రకాల బేనిఫిట్స్ త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, ఎస్బి డిఎస్పీ రమేష్, ఏఓ శ్రీనివాస్, సూపరిండెంట్ షబ్బీర్, సబిత, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు జయరాజు, సోమయ్య, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ మ్యూజియాన్ని సందర్శించిన వేముల వీరేశం

నకిరేకల్ 30 ప్రభాతవార్త



లండన్ పర్యటనలో భాగంగా లండన్‌లోని అంబేద్కర్ మ్యూజియాన్ని (నివాస ప్రాంతం) సందర్శించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మ్యూజియాన్ని లండన్ పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే వేముల వీరేశం సందర్శించారు.

# ఉచితంగా కంటి అపరేషన్లు చేయడం అభినందనీయం

### - ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి



**నిడమనూరు, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** నిడమనూరు మండలం బొక ్కమంతలపహాడ్ గ్రామంలో ఉచితంగా కంటి అపరేషన్లను నిర్వహించిన నరేందర్‌రెడ్డిని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అభినందించారు. సోమవారం మండలంలోని బొక్కమంతలపహాడ్ గ్రామంలో కంటి అపరేషన్లు చేయించుకున్న వారిని అయన పరామర్శించారు. అనంతరం అయన అపరేషన్ విధానంపై డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా నరేందర్‌రెడ్డిని వాలంటీర్లు అభి నందించారు. కంటి అపరేషన్లు చేయించుకున్న వారికి మెరుగైన వైద్యం అందించాలని అయన డాక్టర్లకు సూచించారు. కంటి చూపు లేని వ్యక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అయన కోరారు. కార్యక్రమంలో అంకతి సత్యం, శివ మారయ్య, కొండా శ్రీనివాసరెడ్డి, వంశీచరణ్, మంజుల శ్రీనివాస్, నిర్వాహకులు నరేందర్‌రెడ్డి ఉన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాంద్‌బీ మరణం బాధాకరం

మద్దిరాల, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:



మండల పరిధిలోని గోరంట్ల గ్రామానికి చెందిన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు షేక్ చాంద్‌బీ మరణం బాధాకరమని సీపీఎం జిల్లా కార్యదర్శి కోట గోపి అన్నారు. ఈ సందర్భంగా వారు అనారోగ్యంతో మృతి చెందిన చాంద్‌బీ భౌతిక కాయంపై ఎర్రజెండా కప్పి పూలమాల వేసి జోహార్లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో భీమిరెడ్డి నరసింహారెడ్డి మల్లు స్వరాజ్యంలతో చాంద్‌బీ భర్త మహమ్మద్ సాబ్ కలిసి పనిచేశారని అన్నారు. గోరంట్ల గ్రామంలో పార్టీ కోసం కృషి చేసిన దీకొండ వెంకన్న సిరంశెట్టి సోమయ్య తదితర నాయకులతో కలిసి గ్రామంలో పార్టీ అభివృద్ధికి పనిచేశారని అన్నారు. శత్రువుల దాడులను ఎదుర్కోవడంతో నిర్భందాలను ప్రతిఘటించడంలో మహమ్మద్ సాగుతో పాటు చాంద్బి ఉన్నారని అన్నారు. చాందిని మరణం గ్రామ సీపీఎం పార్టీకి తీరని లోటని వారి ఆశయ సాధన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార ్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్ రెడ్డి, సీపీఎం గ్రామ కార్యదర్శి దీకొండ ఉపేందర్, గ్రామ నాయకులు పోలోజు సైదులు, దీకొండ రంగయ్య, బద్దం మల్లారెడ్డి, సత్యం, గంధసిరి ఎల్లయ్య, కన్నె వీరన్న, దీకొండ వెంకన్న, తాళ్లపల్లి చంద్రయ్య, పులుసు లింగయ్య, దేవయ్య, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి జట్టుకు ఎంపికైన..మిర్యాలగూడ క్రీడాకారులు

మిర్యాలగూడ, సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త)

జాతీయస్థాయిలో నిర్వహించే బేస్‌బాల్ పోటీలకు విద్యార్థులు ఎంపికైనట్లు బేస్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు అమరావతిసైదులు, చిర మల్లేష్‌యాదవ్‌లు తెలిపారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూమిర్యాలగూడ మండలానికి చెందిన కె.వినయ్‌కుమార్, అర్.కావ్య, ఎస్.కీర్తన, బి.సంగీతలు ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల 14,15,16 తేదీల్లోనిర్మల్ జిల్లాలోని ఎన్టీఆర్‌స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి జూనియర్స్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి జాతీయస్థాయి స్థానంలో పోటీలకుఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈనెల 2 నుండి 6 వరకు పంజాబ్‌లోని సంగూర్‌లో 32వ జాతీయస్థాయి జూనియర్ బేస్‌బాల్‌చాంపియన్‌షిప్ పోటీలలో తెలంగాణ తరపున ప్రాతినిత్యం వహించనున్నట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను



తాజా మాజీ సర్పంచ్ పాశం నర్సింహ్మారెడ్డి, శంకర్, స్వామికుమార్, వెంకటేశ్వర్లు, రవి, జోజి, శివ, పిడి వరమ్మ,లక్ష్మి, మౌనిక, శాంతి, ఉషశ్రీ, శోభలు అభినందించారు.

## సమస్యల పరిష్కారమే ప్రజావాణి ధ్యేయం

**-మిర్యాలగూడ సబ్‌కలెక్టర్ నారాయణఅమిత్**

మిర్యాలగూడ, సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త)



ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజావాణి ధ్యేయమని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణఅమిత్ అన్నారు.మిర్యాలగూడ పట్టణంలోనిసబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం డివిజన్ వ్యాప్తంగా అయా మండలాల నుండి వివిధ ప్రభుత్వశాఖల అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న భూ, తదితర సమస్యల ప్రజావాణి ద్వారా విచారణ చేపట్టి పరిష్కార మార్గాలు చూపాలని కోరారు.మిర్యాలగూడ డివిజన్ వ్యాప్తంగా 17 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యూసుఫ్, తహశీల్దార్ హరిబాబు, మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ అర్.మమత, ఎంపిడిఓ శేషగిరిశర్మ,ఎక్సైజ్ ఎస్ఐ ఫర్వీన్, ఎస్ఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పరిపూర్ణ అరోగ్యం కోసం బాలికలు పౌష్టికాహారం తీసుకోవాలి

వేములపల్లి, సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త)



పరిపూర్ణ అరోగ్యం కోసం బాలికలు పౌష్టికాహారం తీసుకోవాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పరిమి రజిని అన్నారు. సోమవారం దామరచర్ల ప్రాజెక్ట్ పరిధిలోని వేములపల్లి సెక్టార్‌లో పోషణ్ మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూబాలికలు పోషకాలు కలిగిన అకుకూరలు, కూరగాయాలు, చిరుధాన్యాలు తీసుకోవాలని, సమతుల్య అహారం ప్రాధాన్యతను పాటించాలన్నారు.అనంతరం చిన్నారులకు అన్నప్రసన్నం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రోజా, శారద, రజిత, శశికళ, శోభ, కాంతమ్మ, అనిత, జ్యోతి, సంజాత, వెంకటమ్మ, అయా యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

తుర్కపల్లి (ప్రభాతవార్త):

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలోని విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో సోమవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు బతుకమ్మను పేర్చి ఆటపాటలతో సంబరాలు వైభవంగా నిర్వహించారు. బతుకమ్మ పండుగ విశిష్టతను పాఠశాల కరస్పాండెంట్స్ కౌశల్య దశరథ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రతిమ, ప్రిన్సిపాల్ ప్రసాద్, ఉపాధ్యాయులు సంతోషి, రాధా, రాజేశ్వరి, శైలజ, లావణ్య, కల్పన, శిరీష, జికియ విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు గోల్డ్‌మెడల్స్ సాధించడం అభినందనీయం: ప్రిన్సిపల్ రంజిత

మిర్యాలగూడ, సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త)



మిర్యాలగూడ మండలం తుంగపాడ్‌లోని తెలంగాణ అదర్శ పాఠశాల విద్యార్థులు ఈనెల 29న నిర్వహించిన జాతీయస్థాయి కరాటేపోటీల్లో గోల్డ్‌మెడల్స్, సిల్వర్‌బ్రౌంజ్ మెడల్స్ సాధించినట్లు ప్రిన్సిపల్ లొగెశెట్టి రంజిత తెలిపారు. సోమవారం పాఠశాలలో మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందించి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం అమె మాట్లాడుతూ విద్యార్థులు, మహిళలునేటి సమాజంలో ఆత్మరక్షణ కొరకు కరాటే శిక్షణ పొందాలని తెలిపారు. ప్రభుత్వం అడపిల్లల భద్రత కోసం పాఠశాలలో కరాటే శిక్షణ అందించడంఅభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోటేష్, వెంకటేష్, పిడి సుశీల తదితరులు పాల్గొన్నారు.

## రైతు సేవలో సహకార సంఘాలు

**పాక్స్ చైర్మన్ జడ రాములుయాదవ్**

వేములపల్లి, సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త)



రైతుల సేవలో సహకార సంఘాలు పనిచేస్తున్నాయని, అవి అందించే రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలనిపాక్స్ చైర్మన్ జడ రాములుయాదవ్ అన్నారు. సోమవారం వేములపల్లి సహకార సంఘం అధ్వర్యంలో రైతు సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘం అదాయ ఖర్చుల వివరాలపై సమావేశాన్ని నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులను బలోపేతం చేసేందుకు'మనబాడీ మన సహకారం' పేరుతో కొత్త పథకాన్ని రైతుల వద్దకు తీసుకరానున్నట్లు తెలిపారు. రైతులందరికి సకాలంలో ఎరువులుఅందించి వారి అభివృద్దికి పాటుపడుతామన్నారు. ఈ సమావేశంలో వైస్‌చైర్మన్ పద్మ, డైరెక్టర్లు మాధవరెడ్డి, లక్ష్మయ్య, ప్రభాకర్‌రెడ్డి, సీఈవో రవీంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వార్త

### మృతుల కుటుంబాలకు అండగా ఉంటా

త్రిపురారం,30సెప్టెంబర్,(ప్రభాతవార్త):



ప్రమాదవశాత్తు ఇటీవల కాలువలో పడి మృతి చెందిన మేదరి శైలజ, సత్యసాయి కుటుంబాలను సోమవారం నాగార్జున సాగర్ శాసన సభ్యులు కుందూరు జైవీర్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను ఘటన వివరాలను అడిగి తెలుసుకుని బాధిత కుటుంబాలకు అండగా ఉంటామన్నారు.శైలజ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ నాయకులు మార్తి భారత్ రెడ్డిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి, నాయకులు అనుముల అనంతరెడ్డి,అనుముల వెంకటరెడ్డి,జానయ్య,పిబి శ్రీనివాస్, పిబి రవి,తదితరులు ఉన్నారు.

### శ్రీస్వయంభు శివలింగమునకు ఘనంగా రుద్రాభిషేకములు

మేళ్లచెరువు సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం సందర్భంగా ఏకాదశ మహాన్యాస పూర్వక రుద్రాభిషేకములు, బిళ్వ అర్చనలు, పారాయణములు, పంచామృత అభిషేకములు, హారతులు, అన్నప్రసాద వితరణ, దైవనామ స్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజ లు అత్యంత ఘనంగా జరిగాయి. అన్నప్రసాద వితరణ దాతలు గడ్డం శ్రీనివాసరెడ్డి రమాదేవి దంపతులను ఆలయ మర్యాదలతో సత్కరించారు. ఈ కార్యక్రమా ల్లో ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, ఒరుగంటి నర్సింహారావు,గణేష్, ప్రవల్లిక, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### ఘనంగా బతుకమ్మ సంబరాలు

మిర్యాలగూడ, సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణంలోని అభ్యాస్ ప్రైమరీ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలను సోమవారం ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భ ంగాఅభ్యాస్ విద్యాసంస్థల అధినేత వంగాల నిరంజన్‌రెడ్డి-పుష్పలతలు హాజరై బతుకమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూప్రపంచానికి మన తెలంగాణ సంస్కృతిని చాటిచెప్పిన పండుగ బతుకమ్మ పండుగ అన్నారు. ప్రతి ఒక్కరూ సాంస్కృతి సంప్రదాయాన్ని క్రమం తప్పకుండాపాటించాలన్నారు. బొడ్డెమ్మ అరంభం నుండి మహా అష్టమి వరకు బతుకమ్మ అటను అకాశమే ముందుగా అడుకుంటామన్నారు. బతుకమ్మకు అత్యంత ప్రీతికరమైనటువంటి గౌరిమాతను గుమ్మడి పూలతో తయారు చేసి అమ్మవారి పండుగను ఘనంగా జరుపుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్వేత, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులుతదితరులు పాల్గొన్నారు.

# పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

### ఆర్ఐ ప్రసాద్

*నూతనకల్,30సెప్టెంబర్,(ప్రభాతవార్త):*

రాజ్యాంగం ద్వారా కల్పించబడిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఆర్ఐ ప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామంలోని ఎస్సీ కాలనీలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ హక్కులకు ఎలాంటి భంగం కలుగకుండా చూసుకోవడంతోపాటు వారి హక్కుల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సహాయకులు రామచంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ , హెడ్



కానిస్టేబుల్ మల్లయ్య, ఆయా శాఖల సంబందిత అధికారులు ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

# అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమించాలి

### ..సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వెంకటేశ్వర్లు

*పెన్‌పహాడ్,30సెప్టెంబర్,(ప్రభాతవార్త):*

అమరవీరుల స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం నాగులపాటి అన్నారంలో జరిగిన సిపిఎం గ్రామశాఖ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 వాగ్దానాలను తక్షణమే అమలు పర్చాలన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేయడం జరికాదన్నారు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లను కూల్చోద్దని, కూల్చినవారికి పునరావాసం కల్పించాలని అన్నారు. సూర్యాపేట పట్టణంలోని చెరువుల చుట్టుపక్కల ఉన్న ఇండ్లకు మార్కింగ్ చేయడం సరైందికాదని అక్కడ పేద ప్రజలు కొన్ని సంవత్సరాలుగా పట్టాలు పొంది జీవనం సాగిస్తున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. నేటితరం అమరవీరుల స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటు పడాలన్నారు. అనంతరం గ్రామశాఖను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కార్యదర్శిగా ఐతబోయిన




సత్యనారాయణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దనియాకుల శ్రీకాంత్‌వర్మ, మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, వీరబోయిన రవి, అయితబోయిన సత్యం, అయితబోయిఇన వెంకన్న, తరమ్మా, దనియాకుల శ్రీనివాస్, నకిరేకంటి నరసయనయ, నకిరేకంటి సత్యం, అభిలాష్, చెరుకుపల్లి వెంకన ్న, సాం ఎ, ము త్తయ్య , పాపయి ్య, వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాల విద్యార్థుల పట్ల కరిగి కదులుతున్న దాతల హృదయాలు

*నూతనకల్,30సెప్టెంబర్,(ప్రభాతవార్త):*



ప్రకృతి సృష్టించిన భీభత్సంతో వచ్చిన అకాల వర్షాలకు పుస్తకాలు తడిచి పూర్తిగా పాడవడంతో ఇబ్బందులు పడుతున్న మండల పరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన విద్యార్థుల సమస్యలపై స్పందించిన గ్రామానికి చెందిన కాస శ్రీనివాస్ వారి స్నేహితుడు మెంచు సోమనర్సయ్య జ్ఞాపకార్థం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రాతపుస్తకాలు పెన్సిళ్లు, పెన్నులు, మరో దాత దారం శ్రీనివాస్ నోట్ పుస్తకాలు విద్యార్థులకు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు డి. శివయ్య, ఉభయపాఠశాలల ప్రధానోపాధ్యాయులు లింగారెడ్డి, వాంకుడోత్ వెంకన్ననాయక్‌లు మాట్లాడుతూ గ్రామంలో ఇబ్బందుల్లో ఉన్న పాఠశాల విద్యార్థుల గురించి ఆలోచన చేసి వారికి విద్యా సామాగ్రిని అందజేసి విద్యాప్రగతిని కాంక్షించడం చెప్పుకోదగ్గ విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం సిద్దిక్ పాష, అజయ్ కుమార్, చిలకమ్మ, మంగు, డోర్నెస్, నుశ్రత్‌ఉన్నిసా బేగం, అరున, సీత, రవి, తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధులను రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిది

### .అంగన్వాడీ టీచర్ నారాయణ లక్ష్మి

*పెన్‌పహాడ్,30సెప్టెంబర్,(ప్రభాతవార్త):*



మండల పరిధిలోని నాగులపాడు గ్రామంలో సోమవారం స్థానిక అంగన్వాడీ కేంద్రంలో అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవాన్ని ఘనంగా వినూత్నంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వయోవృద్ధులకు చిన్నారులచే పాదపూజ చేయించి పూలమాలలతో సత్కరించారు. తాతయ్య, అమ్మమ్మ, నాయనమ్మలతో ఉండే అనుబంధాన్ని చిన్నారులకు అర్థమయ్యేలా వివరించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ నారాయణ లక్ష్మి మాట్లాడుతూ వయోవృద్ధులను చీత్కరించుకోకుండా వారిపట్ల ప్రేమను పెంచుకోవాల్సి న అవసరం ఉందని అన్నారు. కథలెన్నో చెప్పే తాతయ్య, జోలపాడి బుజ్జగించే నాయనమ్మ, అమ్మమ్మలు , వారితో మనవళ్లకు, మనవరాళ్లకు ఉండే అనుబంధాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మీసాల త్రివేణి, వయోవృద్ధులు, తల్లిదండ్రులు, చిన్నారులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంధ సంస్థల సేవలు అభినందనీయం

*త్రిపురారం,30సెప్టెంబర్,(ప్రభాతవార్త):*



సమాజ అభివృద్ధి కొరకు సమాజ స్పృహతో స్వచ్ఛంధసంస్థలు చేస్తున్న కృషి అభినందనీయం అని తహసీల్దార్ గాజుల ప్రమీల అన్నారు. మండలంలోని రూప్లా తండాకు చెందిన విద్యావంతుడు, యువ నాయకుడు ధనావత్ రవినాయక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సన్‌రేయిస్ సంస్థకు మాజి జడ్పిటిసి ధనావత్ మారు, మాజి ఎంపిపి ధనావత్ ధన్‌సింగ్ నాయక్ తమ సొంత ఖర్చులతో సుమారు లక్ష రూపాయల విలువగల 50 సిమెంట్ బెంచీలను సోమవారం వివిద ప్రభుత్వ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ దాతలు సహృదయం, సేవాభావంతో ఈ కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అన్నారు. అదేవిదంగా సమాజంలో నెలకొన్న నిరక్షరాస్యత , సామాజిక అసమానతలు తొలగేలా ప్రజలను చైతన్యపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి, డిసిసిబి డైరెక్టర్ ధనావత్ జయరాం నాయక్, నాయకులు రామచంద్రయ్య, అనంతరెడ్డి, వెంకట్‌రెడ్డి, బొల్లం వెంకటేశ్వర్లు, ధనావత్ పద్మ, జానయ్య, తదితరులు ఉన్నారు.

# అడ్మినిస్ట్రేటివ్ ఆఫ్ జస్టిస్‌లో శిక్షణకు ఎంపికైన

### న్యాయవాది మందుల శ్రీనివాస్

*పెన్‌పహాడ్,30సెప్టెంబర్,(ప్రభాతవార్త):*



న్యాయవాద వృత్తినే దైవంగా భావిస్తూ ఒక్కొక్క అడుగువేస్తూ ముందుకు వెళుతున్న మండల పరిధిలోని మాచారం గ్రామవాస్తవ్యులు అడ్వకేట్ మందుల శ్రీనివాస్‌కు మరో గొప్ప అవకాశం దక్కింది. అడ్మినిఇస్ట్రేటివ్ ఆఫ్ జస్టిస్ స్కీంలో భాగంగా 3 సంవత్సరాలు వృత్తిపరమైన స్టైంఫదరీ శిక్షణ పొందేందుకు శ్రీనివాస్ ఎంపికయ్యారు. కొత్తగా అడ్వకేట్ వృత్తిలోకి వచ్చిన లా గ్రాడ్యుయేట్స్‌కు ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఉమ్మడి నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఇంటర్వ్యూలో మందుల శ్రీనివాస్ ఈ అవకాశాన్ని దక్కించుకున్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని న్యాయస్థానాల్లో మూడు సంవత్సరాలు అడ్వకేట్‌గా మెరుగైన వృత్తిపర శిక్షణా నైపుణ్యాలను పొందే అవకాశం దీనిద్వారా ఆయనకు కలిగింది. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు, శ్రేయోభిలాషులు శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.

# డిఎస్సీ ఫలితాల్లో అనిల్‌కుమార్ ప్రతిభ

*త్రిపురారం,30సెప్టెంబర్,(ప్రభాతవార్త):*

మండల కేంద్రానికి చెందిన హనుమంతు అనిల్ కుమార్ డిఎస్సీ 2023 ఫలితాల్లో జిల్లా స్థాయిలో 2వ ర్యాంకు సాధించి వ్యాయామ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. సోమవారం స్థానికంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని గీత కార్మికులైన తన తల్లి దండ్రులు హనుమంతు కొండయ్య బాలమ్మ ఆశయ సాధన కొరకు రెండు సంవత్సరాలుగా నిరంతనం పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యానని, డిఎస్సీ నోటిఫికేషన్‌లో ఇంటర్‌లో 50శాతం మార్కులు ఉంటేనే అర్హులనే నిబంధనలపై రాష్ట్ర ఉన్నత న్యాయస్థానానికి వెళ్లి ప్రత్యేక అనుమతి పొందిన తాను జిల్లాలో 2వ ర్యాంకు సాధించడం



గర్వించదగ్గ విషయమన్నారు. కృషి , పట్టుదల, నిరంతర శ్రమ క్రమశిక్షణతో ఏదైనా సాధించవచ్చని ప్రతిభకు పేదరికం అడ్డుకాదన్నారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

# సాగునీటి కాలువల పున:రుద్ధరణకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది: ఎమ్మెల్యే కుంభం



వలిగొండ ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి కాలువలకు చెరువుల పున:రుద్ధరణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మండలంలోని సంగం-బొల్లేపల్లి గ్రామాలకు మధ్య ఉన్న భీమలింగం కత్వను క్షేత్రస్థాయి పరిశీలనను నీటి పారుదల శాఖ అధికారులతో పరిశీలించారు. భీమలింగం కాల్వ ప్రవహించే పొద్దుటూరు, నాళ్లాగూడెం, వలిగొండ అక్క-చెల్లెండ్ల చెరువు, మాల్లెపల్లి, వెల్వర్తి మొగిళిపాక చిత్తాపురం, మద్దాపురం గ్రామాలలో ఉన్న భీమలింగం కాలువ కల్వర్టులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భువనగిరి నియోజకవర్గంలోని వలిగొండ, బీబీనగర్, పోచంపల్లి మండలం వర్గంలోని వలిగొండ, బీబీనగర్, పోచంపల్లి మండలంలోని కత్వల, సాగునీటి కాల్వలను మోడలైజ్ చేయడం కోసం 450 కోట్లు మంజూరి అయ్యాయని హైదరాబాద్ సుందరీకరణ, మూసీ ప్రక్షాలన కోసం 1500 కోట్లు మంజూరు చేశారని, మూసీ ప్రక్షాలణ కోసు 2 టీఎంసీల గోదావరి జలాలను గండిపేట, ఉస్మాన్ సాగర్‌లో వదిలితే మసీ మంచినీరు ప్రవసిస్తుందని అన్నారు. మూసీ పరివాహక ప్రాంత రైతాంగం కాలుష్యం నుండి భయట పడే మార్గం సుగమణమవుతుందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాణహితను, చెవెల్లగా మార్చి రైతాంగాన్ని మోసం చేశారే తప్ప మూసీ ప్రక్షాలన కోసం ఒక్క రోజైనా ఆలోచన చేయలైదన్నారు. హైడ్రాతో కబ్జాకు గురియైన చెరువులను పున:రుద్దరణ జరుగుతుందని, చెరువుల్లో, కుంటల్లో, కాలువల్లో నీరు ఉన్నట్లయితే భూగర్భజలాలు పెరిగి సాగునీరు, త్రాగునీరు కష్టాలు తీరుతాయని అన్నారు. తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ఐ కరుణాకర్ రెడ్డి, డీఈ శాంతకుమారి, నీటి పారుదల శాఖ ఏఈలు, నాయకులు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య, నూతి రమేష్, బద్ధం సంజీవరెడ్డి, ఉలిపే మల్లేశం, బత్తిని లింగయ్య, సహదేవ్, బెలిదే నాగేశ్వర్, రాంరెడ్డి, ఆయిటిపాముల రవీంద్ర, బోళ్ల శ్రీనివాస్, గూడూరు వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 100 చెరువులకు గోదావరి జలాలు

### -ముఖ్యమంత్రి మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం

### -ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య



ఆలేరు ప్రభాతవార్త:

ఆలేరు నియోజకవర్గంలో ఈసారి 100 చెరువులకు గోదావరి జలాలు నింపడమే లక్ష్యమని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలో పెద్దవాగు దుర్గమ్మ పాదాల చెంతవరకు రావడంతో దుర్గం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, పెద్దవాళ్లు గోదారమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. కొబ్బరికాయ కొట్టి నూతన చీరలు సమర్పించి హారతి ఇచ్చి పూజలు నిర్వహించారు. ఆలేరు నియోజకవర్గం సస్యశ్యామలానికి కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డిలా చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రతిపక్షాలకు మంచి పని చేస్తున్న ఆరోపణలను చేయడం సరైంది కాదన్నారు. గత ప్రభుత్వంలో గోదావరి నీళ్లను ఆలేరు నియోజకవర్గానికి తీసుకు వచ్చారా అని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తపస్ పల్లి, నుండి కొన్న, బొందుగుల పలు గ్రామాల చెరువులను ఎప్పుడైనా మీరు నింపారా అని అన్నారు. పది రోజులపాటు ముఖ్యమంత్రి మంత్రులను అధికారులను బ్రతిమలాడుతూ గోదావరి నీళ్లను తీసుకువచ్చి ఆలేరు నియోజకవర్గం రైతుల కాళ్లు కడుగుతున్నాం అన్నారు. దీని మీద కూడా మీరు దుర్మార్గమైన ఆరోపణలు చేయడం సరికాదన్నారు. గతంలో వర్షాలతో పెద్దవాగు ప్రవహించేదని ఇప్పుడు ఇంత కరువు కాలంలో కుండ చెరువుల, కుంటలు నింపడం కాంగ్రెస్‌కే సాధ్యమన్నారు. గత ప్రభుత్వంలో కనీసం మల్లన్న సాగర్‌తో చెరువులను నింపారా అని అడిగారు. మీ ప్రభుత్వంలో కనీసం మల్లన్న సాగర్‌తో చెరువులను నింపారా అని అడిగారు.న మీ ప్రభుత్వంలో ప్రాజెక్టులతో గంధమాలను నీటితో ఎందుకు నింపలేదని ప్రశ్నించారు. కొందరు ఇప్పుడు వచ్చేవి కాలేశ్వరం నీళ్లని అబద్ధపు మాటలు చెబుతున్నారు. కానీ కాలేశ్వరం మేడిగడ్డ ఈ రెండు గంగలో కలిసిపోయాయని ఎద్దేవా చేశారు. గంధమల్లను 1.4 టీఎంసీతో ఏ ఒక్కరికి నష్టం కాకుండా ప్రాజెక్టు నిర్మాణం చేస్తామన్నారు. ఇలాంటి ఆరోపణలు చేస్తే మీకు స్థానిక సంస్థ ఎన్నికలలో పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అయినల చైతన్య మహేందర్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, టౌన్ అధ్యక్షుడు ఎజాస్, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, ఓబీసీ రాష్ట్ర మెంబర్ ఎగిడి శ్రీశైలం, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు మోతే మైసయ్య, చిలుకు కిష్టయ్య, సముద్రాల సత్యనారాయణ, ఎగ్గిడి యాదగిరి, కౌన్సిలర్ సునీత శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ సాగర్ రెడ్డి, మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్, మాజీ ఎంపీటీసీ అరె ప్రశాంత్, మల్లెల శ్రీకాంత్, ఆలేటి అనిల్, దూడల రమేష్, అంగిడి ఆంజనేయులు, వల్లపు ఉప్పలయ్య, గాజుల దశరథ, తుంగ కుమార్, ఉట్కూరు సురేష్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ దేవాలయాలపై ప్రభుత్వ జోక్యం వెంటనే నిలిపివేయాలి

### -హిందూ దేవాలయాల వద్ద ఇతర మతస్తులు వ్యాపారాలు మానుకోవాలి

### -కలెక్టరేట్ ముందు ధర్నా, వినతి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

విశ్వహిందూ పరిషత్ కేంద్రీయ మార్గదర్శక కండలి ఆదేశానుసారం దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా హిందూ దేవాలయాల్లో ప్రభుత్వ జోక్యాన్ని వెంటనే నిలిపివేయాలని తిరుమలలో జరిగిన అపకారంపై వెంటనే సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపంచాలని డిమాండ్ చేస్తూ సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా విశ్వహిందూ పరిషత్ తెలంగాణ ప్రాంత సహకార్యదర్శి తోట భానుప్రసాద్ మాట్లాడుతూ.. ముస్లింలు మసీదులను, క్రైస్తవులు చర్చిలను, సిక్కులు గురుద్వారాలు నిర్వహించుకుంటున్నట్లు హిందువులు కూడా తమ దేవాలయాలను స్వతంత్రంగా ఎందుకు నిర్వహించుకోకూడదని ప్రశ్నించారు. ప్రభుత్వాలు వెంటనే హిందూ దేవాలయ వ్యవస్థలో తమ జోక్యాన్ని నిలిపివేసి హిందువులకు సర్వహక్కులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. హిందూ దేవాలయాలను ప్రభుత్వ కబంధహస్తాల నుంచి విడిపించడానికి హిందూ సమాజంలో రాబోయే రోజుల్లో మరింత ఉధృతంగా ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు పోత్నక్ రాఘవేందర్, అధ్యక్షులు పోల శ్రీనివాస్ గుప్తా, కార్యదర్శి సుక్కల శ్రీశైలం యాదవ్, బజరంగ్ దళ్ విభాగ్ కన్వీనర్ కోకల సందీప్, కోశాధికారి చామ రవీందర్, ఉపాధ్యక్షులు పసుపునూరి మనోహర్, బురుగు సంతోష్ రెడ్డి, సహకార్యదర్శి గరిసె శేఖర్ సామాజిక సమరసత కెమోజు మల్లికార్జున చారి తదితరులు పాల్గొన్నారు.



# యాద్రాద్రి భువనగిరి వార్త

## దివిస్ లేబరేటరీ వాటర్ ప్లాంటును సద్వినియోగం చేసుకోవాలి

వలిగొండ ప్రభాతవార్త:



చౌటుప్పల్‌లోని దివీస్ ల్యాబరేటరీ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన వాటర్ పిల్టరును గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ సర్పంచ్ మద్దెల సందీప్ అన్నారు. సోమవారం మండలంలోని జాలు కాల్వలో దివీస్ ల్యాబరేటరీ సౌజన్యంతో 5 లక్షల 36 వేల వ్యాయంతో ఏర్పాటు చేసిన వాటర్ పిల్టరును పంచాయతీ కార్యదర్శి అపర్ణతో కలిసి ప్రారంభించి మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి దివీస్ వారు ఎంతో కృషి చేస్తున్నారని, వాటర్ ఫిల్టర్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రారెడ్డి, ఎండి.హుస్సేన్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 24 గంటలు వైద్య సేవలు అందించాలి

వలిగొండ ప్రభాతవార్త:



వలిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పేద ప్రజలకు 24 గంటలు వైద్య సేవలు అందించాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి మహీద్ అన్నారు. సోమవారం స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి 24 గంటలు వైద్య సేవలు అందించాలని వినతిపత్రం అందజేసి మాట్లాడుతూ.. ఆరోగ్య కేంద్రాలలో సరైన మందులు, ల్యాబ్‌లను ఏర్పాటు చేయాలని, ఆరోగ్య కేంద్రాలలో గత పాలకుల అండతో వైద్య సిబ్బంది ప్రజలకు సరైన వైద్యము అందించడం లేదని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సరైన మందులు లేక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వెంటనే ఆధునాతనమైన యంత్రపరికరాలు సమకూర్చి పేదలకు 24 గంటలు వైద్య సేవలు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏవైఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సుద్దాల సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నందనంలో పౌర హక్కుల దినోత్సవం, అవగాహన సదస్సు

### -ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



భువనగిరి మండలంలోని నందనం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవంను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిధులుగా తహసిల్దార్ అంజిరెడ్డి, భువనగిరి రూరల్ ఎస్సై వి సంతోష్ కుమార్‌లు హాజరై, మాటాడారు. గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వలన దొంగతనాలను అరికట్టవచ్చు అన్నారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అని, రాజ్యాంగం ప్రకారం పౌరులు తమ హక్కులను వినియోగించుకోవచ్చని, అదే సందర్భంలో ఇతరులకు హాని కలగకుండా క్రమశిక్షణతో సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, మండల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం కల్పించిన హక్కులు తెలుసుకోవాలి

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

భారత రాజ్యాంగం ద్వారా పౌరులకు కల్పించిన మానవ హక్కులను తెలుసుకొని చట్టబద్ధంగా నడుచుకోవాలని హుజూర్‌నగర్ ఎస్ఐ జి.ముత్తయ్య అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్ మున్సిపాల్టీ పరిధిలో 2వ వార్డులో మున్సిపాల్టీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మానవ హక్కుల అవగాహన కార్య క్రమంలో ఆయ న పాల్గొని మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా హక్కులు, స్వేచ్ఛ అన్ని వర్గాలకు కల్పించడం జరిగిందన్నారు. చట్టాని కి లోబడి ప్రతి ఒక రు నడుచుకున్నపుడే నిజమైన స్వేచ్ఛ హకు లు పొందవచ్చున్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి వర్గాల్లో విద్యాభివృద్ధి చేసుకోవడం ద్వారా రాజ్యాంగ అవగాహన పెంపొందించుకోవచ్చున్నారు. మన హక్కులకు భంగం కలిగినప్పుడు పోలీస్, న్యాయ వ్యవస్థ ద్వారా రక్షణ పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమ ంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి,



గెల్లి రవి, కౌన్సిలర్లు జక్కుల శంభయ్య, అమరబోయిన సతీష్, కొమ్ము శ్రీను, నాయకులు కోడి ఉపేందర్, సాయిరాం గౌడ్, పొత్తూరు క్రాంతికుమార్, స్థానికులు, మహిళలు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న ఆర్టీసి కంట్రోలర్ ప్రకాష్ మోహన్‌రావు

హుజూర్‌నగర్‌రూరల్ సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



కోదాడ పట్టణం సాలార్జింగ్‌పేటకు చెందిన కుక్కల శ్రీకృష్ణ అనే వ్యక్తి సోమవారం హుజూర్‌నగర్ కొత్త బస్టాండ్‌కు వచ్చి కోదాడ వెళుతుండగా తన ఇయర్ బడ్స్ బ స్టాండ్ ప్లాట్ ఫాం వద్ద మరిచి బస్ ఎక్కి వెళ్లిపోయాడు. అయితే కొంతదూరం వెళ్లగానే శ్రీకృష్ణ తన ఇయర్ బడ్స్ బస్టాండ్‌లో మరిచిపోయానని తెలుసుకొని తిరి గి వచ్చి బస్టాండ్‌లోని కంట్రోలర్ వైఎస్.ప్రకాష్ మోహన్‌రావుకు విషయం తెలపగా అప్పటికే తనకు బస్టాండ్‌లో ప్లాట్ ఫాం వద్ద తనకు దొరికిన ఇయర్ బడ్స్‌ను జాగ్రత్త పరిచిన కంట్రోలర్ దొరికిన వస్తువు శ్రీకృష్ణదేనని నిర్ధారించుకొని బస్టాండ్‌లోని ప్రయాణీకుల సమక్షంలో పోగొట్టుకున్న ఇయర్ బడ్స్‌ను శ్రీకృష్ణకు అందజేశారు. పోయిన వస్తువును తనకు అందించినందుకు కంట్రోలర్‌కు కృష్ణ అభినందనలు తెలిపారు.

## సామూహిక వీధుల పరిశుభ్రత

నేరేడుచర్ల సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలో స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమంలో భాగంగా పట్టణ పరిశుభ్రతే ప్రధాన లక్ష్యంగా సోమవారం మాస్ స్కేల్ క్లీన్లీనెస్ కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛత హి సేవ ర్యాలీ నిర్వహించి 6, 10 వార్డుల్లో మాస్ క్లీనింగ్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, వైస్ చైర్మన్ అలక సరిత, కౌన్సిలర్ తాళ్లూరి సాయిరాం, మున్సిపల్ కమీషనర్ యడవెల్లి అశోక్‌రెడ్డి, వార్డు అధికారులు, మెప్మా సిబ్బంది, కార్యాలయ సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## దళిత కుటుంబాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత

మేళ్లచెరువు సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



మండల కేంద్రమైన మేళ్లచెరువులో సోమవారం దళితవాడలో జరిగిన పౌరహక్కుల అవగాహన సదస్సులో ఎంపివో తిరునగరు గోపి, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ మోసిన్ మాట్లాడుతూ దళిత కుటుంబాల అభివృద్ధికి, దళిత వాడల అబివృద్ధికి, దళిత వాడల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. దళిత కుటు ంబాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని కోరారు. పౌర హక్కుల గురించి సుదీర్ఘంగా వివరించారు. ఈ సదస్సులో గ్రామ పంచాయితీ కార్యదర్శి మహ మ్మద్ అబ్దుల్ ఫరీద్, రాంబాబు, సురేష్, మల్లికార్జున్‌తో పాటు పలు శాఖల అధికారులు, అధిక సంఖ్యలో దళిత కుటుంబాలు పాల్గొనా ్నయి.

## ప్రకృతిని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరం తీసుకుందాం

- కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ రాష్ట్ర కో ఆర్డినేటర్ వెంకటరెడ్డి

నేరేడుచర్ల సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



ప్రకృతిని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ రాష్ట్ర కో ఆరి ్డనేటర్ యానాల వెంకటరెడ్డి అన్నారు. సోమవారం నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సిజిఆర్, తెలంగాణ ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలో స్కూల్ ఎర్త్ క్లబ్- యంగ్ ఎర్త్ లీడర్ ప్రోగ్రాంలో భాగంగా పాఠశాలలోని పెద్ద వృక్షాన్ని మాతృ వృక్షంగా ఎంపిక చేసి అట్టి వృక్షం చుట్టూ ఉపాధ్యాయులు, విద్యార్థులు మానవహారంగా ఏర ్పడి ప్రకృతి పరిరక్షణ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అనంతరం 6నుంచి 9వ తరగతి వరకు విద్యార్థుల్లో తరగతికి ఇద్దరు చొప్పున మొత్తం 8 మందిని స్కూల్ ఎర్త్ క్లబ్‌గా ఎన్నుకొని కమిటీలు వేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, సిజిఆర్ అడ్మిన్ ఆఫీసర్ అనుదీప్,ఉపాధ్యాయులు వీరబాబు, సైదులు, రషీద్ ఖాన్, జానకిరాములు, వెంకటేశ్వరరావు, అన్నపూర్ణ, నరసింహారావు, వెంకటరెడ్డి, జానయ ్య, విజయలక్ష్మి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## అవ్వా తాతల నుంచి ఆచార సాంప్రదాయాలు నేర్చుకోవాలి

మేళ్లచెరువు సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



మండల కేంద్రమైన మేళ్లచెరువులో సోమవారం 4వ అంగన్వాడి కేంద్రంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా అవ్వా తాతలను సన్మానించారు. ఈ సందర్భంగా ఉల్లి ప్రియాంక మాట్లాడుతూ వయోవృద్ధుల, అవ్వ తాతలను గౌరవించాలని, వారి నుండి ఆచార సాంప్రదాయాలు నేర్చుకోవాలన్నారు. ప్రతి కుటుంబంలో తల్లి దండ్రులను, అవ్వా తాతలను, పెద్ద వయసు గల వయో వృద్దులను ప్రేమ, ఆప్యాయతలతో మంచిగా చూసుకోవాలని కోరారు. చిన్నారులంతా అవ్వా తాతలకు పాద నమస్కారములు చేశారు. ఈ కార్యక్రమాల్లో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, తల్లిదండ్రులు, అంగన్వాడీ కేంద్రాల టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

## తెలంగాణ పూల పండుగ బతుకమ్మ

- ప్రిన్సిపల్ బి.శ్రీనివాస్

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో రంగు రంగుల పూలపండుగ బతుకమ్మ పండుగగా నిర్వహిస్తారని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బి.శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల్లో బతుకమ్మ ఉత్సవాలకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. సోమవారం కళాశాలలో మహిళ అధ్యాపకులు, విద్యార్థినిలు కలిసి బతుకమ ్మ సంబరాలనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు రంగు రంగుల పూలను సేకరించి బతుకమ్మలను పేర్చి సాంప్రదాయబద్ధంగా బతుకమ్మ పండు గ 9 రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. వైస్ ప్రిన్సిపాల్ ఎస్.రామారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ పండుగ అని పేర్కొన్నారు. విద్యార్థినిలు రంగు రంగుల పూలతో బతుకమ ్మలను తయారు చేయడం పట్ల వారిని అభినందించి బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసి కోఆర్డినేటర్ ప్రియాంక, డాక్టర్ నగేష్, సునంద, ఎస్.బాలరాజు, వి.నాగార్జున, బి.లక్ష్మినారాయణ, జె.వెంకటేశ్వర్లు, నిఖిల్‌వర్మ, శ్రీనివాస్, స్వాతి, శ్రీకా ంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్కూల్ ఎర్త్ క్లబ్ ఆధ్వర్యంలో మహా వృక్షానికి నామకరణం

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 30 ప్రభాతవార్త




హుజూర్‌నగర్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం అనేక సంవత్సరాలుగా పాఠశాలలో ఉన్న మహా వృక్షానికి మదర్ ట్రీ అని ఎర్త్ క్లబ్ ఆధ్వర్యంలో నామకరణం చేసి పూజలు చేశారు. అనంతరం 6 నుండి 9వ తరగతి విద్యార్థులలో క్లాస్‌కు ఇద్దరు చొప్పున ఎంపిక చేసి యంగ్ ఎర్త్ లీడర్స్‌గా ఎంపిక చేసి బ్యాడ్జిలు అందించారు. ప్లాస్టిక్ రహిత పాఠశాలగా అభివృద్ధి చేయడం కోసం విద్యార్థులందరు కృషి చేయాలని వారిచే ప్రతిజ్ఞ నిర్వహించారు.స్టేట్ ప్రాజెక్ట్ అడ్వయిజర్ యానాల వెంకటరెడ్డి, సభ్యులు అనుదీప్, పాఠశాల ఎర్త్ క్లబ్ చైర్మన్ మహ్మద్ అబ్దుల్ లతీఫ్, ఎర్త్ క్లబ్ మెంటర్ జనార్ధన్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయినిలు జయప్రద, శైలజ, కమలమ్మ, సాయిలక్ష్మి, జానీబేగం, విజయలక్ష్మి, విజయ, రజిత, షభానా, కరుణ, జీవన తదితరులు పాల్గొన్నా రు.

## ఘనంగా వయో వృద్దుల దినోత్సవం

నేరేడుచర్ల సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండలం సోమారం గ్రామ అంగన్వాడి కేంద్రంలో వయోవృద్ధుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం వృద్దులు ఒక చోట చేరి అంగన్వాడి కేంద్రంలో చదువుకునే చిన్నారులకు తమ ఆశీస్సులను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఐశ్వర్య, కుమారి, సంధ్య, ఆయాలు సంతోష, రత్నం, గర్బవతులు, బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ అవార్డు ప్రధానోత్సవం

మోతె,30సెప్టెంబర్,(ప్రభాతవార్త):

మండల పరిధిలోని మామిళ్లగూడెం శ్రీ వెంకటేశ్వర విద్యానిలయంలో ఈ విద్యాసంవత్సరంలో ఉత్తమ ఉపాధ్యాయురాలగా ఎంపికైన సయ్యద్ ఫాతిమా సందానిని సోమవారం పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించిన నగదు పారితోషికాన్ని అందజేశారు. యేటా ఈ ఉత్తమ ఉపాధ్యాయ ఎంపిక ప్రక్రియలో భాగంగా విద్యాసంస్థకు అత్యుత్తమ సేవ చేసిన ఒక సీనియర్ ఉపాధ్యాయుడు లేదా ఉపాధ్యాయురాలిని ఓటింగ్ ప్రక్రియలో ఎంపిక చేసి వారిని ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సన్మానించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన అభ్యర్థికి కొంత వేతనాన్ని బోనస్‌గా పెంచడం జరుగుతుంది. ఉపాధ్యాయులకు వారి సేవలకు గాను గుర్తింపు ఇచ్చే విదంగా ఉండటానికి ఈ అవార్డులకు శ్రీకారం చుట్టినట్లు పాఠశాల యాజమాన్యం



తెలిపింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ మీరాంబి, కరస్పాండెంట్ జానిమియా, అకాడమిక్ డీన్ అజాహరుద్దీన్, ప్రిన్సిపాల్ సఫియా , డైరెక్టర్ సయ్యద్ మియా, అబ్దుల్ అజాద్, ఇంచార్జ్ చాంద్ పాషా, నర్సయనయ, వేముల నరేష్, మల్లేష్, సునీల్, లక్ష్మయ్య, ఉపేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల దినోత్సవం



మోతె,30సెప్టెంబర్,(ప్రభాతవార్త):

మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ మాసంలో భాగంగా వయోవృద్ధుల దినోత్సవం సోమవారం నిర్వహించారు. కుటుంబ సభ్యులు వృధ్ధులను అక్కున చేర్చుకోవాలని ,ఎవరు కూడా వృధ్ధులను చిన్నచూపు చూడవద్దని అన్నారు. ఈ నెల 1 నుండి 30 వరకు పోషణ్ మాసం నిర్వహించడం జరిగిందని అంగన్వాడీ సూపర్వైజర్ జ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, చిన్నారులు, వృధ్ధులు పాల్గొన్నారు.

## ఉత్తమ క్లబ్ అవార్డు అందుకున్న నేరేడుచర్ల వాసవి వనితా క్లబ్‌లు

నేరేడుచర్ల సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



నేరేడుచర్ల వాసవి, వనితా క్లబ్‌లు పలు విభాగాల్లో అత్యుత్తమ సేవలందించి రీజియన్ స్థాయిలో ఉత్తమ క్లబ్ అవార్డు అందుకున్నట్లు వాసవి క్లబ్ వైస్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి, జోన్ చైర్మన్ వీరవల్లి శ్రీలతలు సోమవారం తెలిపారు. ఈనెల 29న మిర్యాలగూడ పట్టణంలో జరిగిన వీరవల్లి రీకాన్ మహోత్సవంలో రీజియన్‌లోని 8 క్లబ్‌ల ప్రతినిధులు పాలొ ్గనగా ప్రస్తుత సంవత్సరానికి గాను అత్యుత్తమంగా సేవా కార్యక్రమాలు చేపట్టిన నేరేడుచర్ల వాసవి వనితా క్లబ్‌లు బెస్ట్ క్లబ్‌తో అవార్డుతోపాటు బ్యానర్ ప్రజంటేషన్, రికార్డ్ బుక్, మినిట్స్ బుక్, బ్లడ్ డోనేషన్, ఐ డొనేషన్, సీడ్ బాల్స్ తదితర కార్యక్రమాలు చేపట్టి రీజియన్ అత్యధిక అవార్డులు కైవసం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రీజియన్ చైర్మన్లు రాచకొండ శ్రీనివాసరావు, కందిబండ శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షుడు ఊట్కూరు నటరాజ్, పాల్వాయి గోపాలకృష్ణ, జూలూరి రజిత, గరిణె వాసు, చందా కిషన్, రాము, మధు తదితరులు పాల్గొన్నారు.

## సెల్‌ఫోన్లు అప్పగింత

నేరేడుచర్ల సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న పలువురి బాధితుల ఫిర్యాదు మేరకు నేరేడుచర్ల పోలీసులు కేసు ఛేదించి పట్టుకున్న సెల్‌ఫోన్లను సోమవారం బాధితులకు ఎస్ఐ రవీందర్‌నాయక్ అందజేశారు. పోతురాజు నాగమణి, గొర్ల గంగయ్య, అర్లపూడి వీరభద్రయ్య, బొంతు పద్మ భర్త చంద్రారెడ్డి మొబైల్స్‌ను సీఈఐ




## డీఎస్‌సి పరీక్షలలో ప్రతిభ చూపిన అరబిందో విద్యార్తిని జ్యోతి

నేరేడుచర్ల సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



డీఎస్‌సి ఫలితాలలో నేరేడుచర్ల న్యూ అరబిందో డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థి కొండా జ్యోతి మ్యాథ్స్ స్కూల్ అసిస్టెంట్ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా సెకండ్ ర్యాంక్ సాధించినట్లు అర బిందో డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ కట్ట ప్రవీణ్‌రెడ్డి తెలిపారు. మం డలంలోని కల్లూరు గ్రామానికి చెందిన కొండ జ్యోతి ప్రస్తుతం సర్వేల్ గురుకుల పాఠశాలలో టీజీటిగా పని చేస్తుంది. గ్రూప్ ఫోర్_లో కూడా ఎంపికైంది. నిరుపేద విద్యార్థిని అయిన జ్యోతి అత్యుత్తమ ఫలితాలు సాధించడం పట్ల కళాశాల కరస్పాండెంట్ కట్టా ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, కళాశాల అధ్యాపకులు సతీష్, శ్రీధర్, ప్రభాకర్, లింగారెడ్డి, శ్రీనివాసచారి, ఆంజనేయులు, నాగప్రసాద్, బాలకృష్ణలు అభినందించారు.

## శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తా

### - మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ లోకేష్

మిర్యాలగూడ, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



మిర్యాలగూడ రూరల్ ఎస్ఐగా పిల్లి లోకేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సూర్యాపేట టౌన్ నుండి బదిలీపై మిర్యాలగూడ రూరల్‌కు వచ్చినట్లు పేర్కొన్నారు. ఉన్నతాధికారుల అదేశాలు పాటిస్తూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు తనవంతు కృషి చేస్తానన్నారు.

## వేములపల్లి ఎస్ఐగా వెంకటేశ్వర్లు

వేములపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



వేములపల్లి ఎస్ఐగా వెంకటేశ్వర్లు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూమండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు తనవంతు కృషి చేస్తానన్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్ఐ విజయకుమార్‌బదిలీపై వెళ్లగా అయన స్థానంలో సూర్యాపేటలో పనిచేసిన ఎస్ఐ వెంకటేశ్వర్లు నూతనంగా బాధ్యతలు స్వీకరించారు.

## మృతుని కుటుంబానికి స్వాతి చికెన్ సెంటర్ కేదారి సాయం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రంలోని కొత్త కాలనీలో మరణించిన తాళ్లపల్లి వెంకటేష్ కుటుంబానికి స్వాతి చికెన్ సెంటర్ కేదారి సోమవారం 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు మహేందర్ గౌడ్, రమేష్ గౌడ్, శ్రీను, బిక్షపతి, ఎల్లయ్య, ప్రశాంత్, శీను, నాని, ప్రసాద్, పురుషోత్తం గౌడ్, మహేష్, చిన్న, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేదారికి కృతజ్ఞతలు చెప్పారు.




## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

అడ్డగూడూరు ప్రభాతవార్త:



ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు సోమవారం ఎస్ఐ డి.నాగరాజు తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఆజీంపేట గ్రామానికి చెందిన కన్నెబోయిన వెంకటేష్ ఎటువంటి అనుమతులు ఆ గ్రామ శివారు మూసీ వాగు నుండి ఇసుకను తరలిస్తున్నారని అందిన సమాచారం మేరకు వాగు వద్దకు వెళ్లి ట్రాక్టర్‌ను పట్టుకోని పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

## జిల్లాస్థాయిలో మూడవ ర్యాంకు సాధించిన నాగరాజు

అడ్డగూడూరు ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం సోమవారం విడుదల చేసిన ఉపాధ్యాయ నియామక(డీఎస్సీ) ఫలితాల్లో మండలంలోని లక్ష్మీదేవికాల్వ గ్రావ జానికి చెందిన బొమ్మగాని నాగంాజు ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయి మూడవ ర్యాంకు సాధిం చారు. నాగరాజు నిరుపేద కుటు ంబంలో జన్మించినప్పటికీ అందివచ్చిన అవకాశాలను సద్వినియాగం చేసుకుంటూ పట్టుదలతో శ్రమించడంతో డీఎస్సీ ఫలితాల్లో మూడవ స్థానం సాధించడం పట్ల పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు

ప్రభాతవార్త, సూర్యాపేట :

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ అని జిల్లా కేంద్రంలోని మహర్షి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పల్లె నగేష్ అన్నారు. సోమవారం మహర్షి డిగ్రీ కళాశాలలో ముందస్తుగా బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతిని పూజించే గొప్ప సంప్రదాయం తెలంగాణ సొంతమని అన్నారు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా పూలను పూజిస్తామని తెలిపారు. తెలంగాణ ఆడపడచులు అందరూ సంతోషంగా జరుపుకునే పెద్ద పండుగ బతుకమ్మ అన్నారు. బతుకమ్మ తల్లి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. అనంతరం అధ్యాపకులు, విద్యార్థులు కలిసి బతుకమ్మ పాటలను ఆలపిస్తూ ఆడిపాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ నారాయణ ప్రవీణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ జిన్నె రమాదేవి, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## దసరా బంపర్ ఆఫర్‌లు ప్రకటిస్తే కఠిన చర్యలు: ఎస్ఐ ముత్యాల రాంమూర్తి

*కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:*



దసరా పండుగ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలలో దసరా ఆఫర్‌లు ప్రకటిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కొండమల్లేపల్లి ఎస్ఐ ముత్యాల రాంమూర్తి హెచ్చరించారు. ఆయన విలేకర్లతో మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా పలు గ్రామాల్లో కొంతమంది సిండికేట్‌గా ఏర్పడి ఆఫర్‌లు ప్రకటిస్తే చట్టరీత్యా నేరమని అన్నారు. ఇలాంటి ఆఫర్‌లు ఆపివేయాలని అన్నారు.

## గ్రాండ్ పేరెంట్స్ డే

*మద్దిరాల, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం నాడు అంగన్‌వాడీ కేంద్రం -2, అంగన్‌వాడీ కేంద్రంలో -4లో ఘనంగా పేరెంట్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు, పెద్దలకు వారి యొక్క చిట్టి చేతులతో పుష్పాలను అందించి పెద్దల ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. ఈ కార ్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు కాటి అంజలి, అచ్చమ్మ, ఆయాలు కలమ్మ, సుశీల, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేయాలి

*సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త*



ప్రభుత్వ విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేయడం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని నూతన ఎంఇఓగా పదవీ బాధ్యతలు స్వీకరించిన గోలి శ్రీనివాసులు అన్నారు. సోమవారం ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో అభినందనలు తెలుపుతూ ఆత్మీయ సమ్మేళనం నిర్వ హించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బోయ రాములు, ప్రధానో పాధ్యాయులు ఎస్.హనుమంతు, కత్తుల ఉదయ, గంటెపాక యాదగిరి, ఎన్.చిన్న ఎల్లయ్య, ఎం.రాజేశ్వరీ, కె.విజయరాణి, డి.ఉమా మహేశ్వరీ, బి.కిష్టయ్య, సిహెచ్.సునిత, ఎం.గణేష్, బి.మంజుల, దశరథ తదితరులున్నారు.

## మండల కోఆర్డినేటర్‌గా మారోజు ఉమా నియామకం

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త*



ఫోరమ్ ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి మండల కోఆర్డినేటర్‌గా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నక్కలపల్లి ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయురాలు మారోజు ఉమ నియమితు లయ్యారు. ఉమ నియామకం పట్ల తేజస్విని సాహితీ సంస్థ అధ్యఓఉడు పెందోట సోము ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి రామకృష్ణ, వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానం చైర్మన్ చొల్లేటి బ్రహ్మచారి, వైస్ చైర్మన్ రమేష్, సభ్యులు శ్రీనివాస్, సత్యనారాయణ తదితరులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా ఫోరం నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పదవీ విరమణ చేసిన సందర్భంగా రమేష్‌కు ఘన సన్మానించిన డిపిఆర్ఓ వెంకటేశ్వర్లు నెహ్రూ కేంద్రం జిల్లా అధికారి ప్రవీణ్‌సింగ్

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*



భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వశాఖ నెహ్రూ యువ కేంద్ర నల్గొండలో గత ఐదు సంవత్సరాలుగా పనిచేస్తున్న వై.రమేష్ అకౌంట్స్ అండ్ ప్రోగ్రాం సూపర్‌వైజర్‌గా పనిచేసి పదవి విరమణ చేసిన సందర్భంలో స్థానిక నెహ్రూ యువ కేంద్ర మరియు యువజన సంఘాల వారి ఆధ్వర్యంలో వారికి పదవి విరమణ సన్మాన కార్యక్రమం స్థానిక సొసైటీ మీటింగ్ హాల్ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్రాంత స్టేట్ డైరెక్టర్ ఆంధ్రప్రదేశ్ ఆర్.వెంకటేశం పాల్గొని రమేష్ ఆయనతో దాదాపు 20 సంవత్సరాలు పైన కలిసి పని చేశారని రమేష్ వంటి అంకితభావం గల వ్యక్తిని తన చూడలేని వారి సేవలను కొనియాడారు. ముఖ్య అతిథిగా వెంకటేశ్వర్లు డిపిఆర్ఓ మాట్లాడుతూ రమేష్ సహచర్యం చాలా చిరస్మరణీయమైనదని రమేష్ లాంటి నిబద్ధత కలిగినటువంటి అధికారులు పదవి విరమణ పొందడం నిజంగా వారి సేవలను కొనియాడారు. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న శారద మాట్లాడుతూ రమేష్ ఆవిడ 1986లో జాతీయ సేవా కార్యకర్తలుగా నెహ్రూ కేంద్రంలో చేరి అప్పుడు యువజన సంఘాలను మోటివేట్ చేయడంలో స్థాపించడంలో ప్రముఖ పాత్ర వహించినట్లు వారితో కలిసి పనిచేయడం నిజంగా అదృష్టమని రమేష్ లాంటి నిబద్దత కలిగిన అధికారులు వారి స్ఫూర్తిని నేటి యువత పునికి పుచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వచ్చినటువంటి ఆహుతులు యువజన సంఘ సభ్యులు అందరూ శ్రీ రమేష్ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన 35 సంవత్సరాల ఈ కాలంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నానని శాఖ పరమైన ఇతర ఇబ్బందులను కూడా ఎదుర్కొన్నానని అయితే వాటిని పైలు మరియు యువత యొక్క సహకార సహాయాలతో అధిగమించి ఈ రోజున రిటైర్ అవుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వచ్చినటువంటి అధికారులు అనధికారులు యువజన సంఘ సభ్యులు అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏసిపి అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొని శ్రీరమేష్ దంపతులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం జిల్లా అధికారి ప్రవీణ్ సింగ్, రాష్ట్ర కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్సీపలితాల్లో ర్యాంక్‌లు సాధించిన గరిడేపల్లి ఘనులు

*గరిడేపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త*





రాష్ట్ర ప్రభుత్వం సోమవారం విడుదల చేసిన డిఎస్సీ 2024 పలితాల్లో గరిడేపల్లి మండలం తాళ్లమొల్కాపురం గ్రామానికి చెందిన అంజనీకుమార్ 9వ ర్యాంక్ సాధించారు. అంజనీకుమార్ ప్రస్తుతం మఠంపల్లి మండలంలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. సోషల్ స్టడీస్ స్కూల్ అసిస్టెంట్ కెటగిరిలో ఆయన పరీక్షకు హాజరుకాగా పలితాల్లో 9వ ర్యాంక్ సాధించారు. మండలంలోని వెలిదండ గ్రామానికి చెందిన తుమ్మల ఉషా ఎస్‌జిటి విభాగంలో 40వ ర్యాంక్ సాధించింది. మధ్యతరగతి కుటుంబానికి చెందిన ఉష ఉపాధ్యాయ పోస్టు సాధించాలని ఎంతో ఇష్టంగా కష్టపడి చదివినట్లు తెలిపారు. వ్యవసాయ ఆధారిత కటుంబంలో పుట్టి తమ కుటుంబంలో ప్రభత్వ ఉద్యోగం సాధించిన మొదటి వ్యక్తిగా నిలిచినట్లు తెలిపారు. దీంతో పాటు మండలంలోని మర్రికుంట గ్రామానికి చెందిన యర్రంశెట్టి శృతి డిఎస్సీ పలితాల్లో జిల్లా మహిళా విభాగంలో మొదటి ర్యాంక్ సాధించగా, ఎస్‌జిటిలో 12వ ర్యాంక్ సాధించింది. రెండు నెలల క్రితం జరిగిన గురుకుల టిజిటిలో సోషల్ విభాగంలో ఉద్యోగం సాధించి ప్రస్తుతం గురుకుల పాఠశాలలో విధులు నిర్వహిస్తుంది.

## ఘనంగా ప్రారంభమైన పవిత్రోత్సవాలు

*మఠంపల్లి సెప్టెంబర్ 30 ప్రభాతవార్త*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో 4 రోజులపాటు జరగనున్న పవిత్రోత్సవాలు సోమవారం కన్నుల పండువగా ప్రారంభ మయ్యాయి. యాజ్ఞిక నిర్వాహకులు ఆగమ ప్రవర బొర్రా వాసుదేవా చార్యులు ఆలయ అర ్చకులచే పవిత్రోత్సవాలను శాస్త్రోక్తంగా ప్రారం భించారు. సాయంత్రం 7గం.లకు ప్రార్థన సూక్త పఠనం, శ్రీస్వామి వారి అనుజ్ఞ స్వీకారం, విశ్వక్సేనారాధన, పుణ్యాహవాచనం, అఖండ దీపారాధన, పంచగవ్య ఆరాధన, రుత్విగ్వరణం, దీక్షాధారణ, రక్షాబంధనం, మేధిని పూజ, మత్స్యంగ్రహణం, అంకురారోపణ కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమయ్యాయి. పవిత్రోత్సవాలు ప్రారంభోత్సవం సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాలనుంచి భక్తులు పెద్ద సంఖ్యలో దేవాలయానికి చేరుకొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు, సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో విద్యుత్ సరఫరా నిలిపివేత

*మఠంపల్లి సెప్టెంబర్ 30 ప్రభాతవార్త*

అక్టోబర్ 1న మండలకేంద్రంలోని 132 కెవి సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా ఉదయం 9 గం.నుంచి 11 గం. వరకు మఠంపల్లి మండలవ్యాప్తంగా విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని ప్రజలు సహకరించాలని విద్యుత్ ఏఈ హరీష్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఆగని మైనింగ్



**మఠంపల్లి సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** మండలంలోని రఘునాథపాలెం శివారు గుండ్లపల్లి సమీపంలో జరుగుతున్న మైనింగ్ తవ్వకాలపై ఇటీవల పలువు ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు నమోదు అయినప్పటికీ యదావిదిగా మైనింగ్ లో బ్లాస్టింగ్, తవ్వకాల పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా బ్లాస్టింగ్ చేస్తున్నారని గ్రామస్తులు మఠంపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీస్‌లుకేసు నమోదు చేశారు. ఆదివారం, సోమవారం యదావిధిగా బ్లాస్టింగ్ చేశారని,పెద్ద పెద ్ద శబ్దాలతో సమీప ఇండ ్లలోని సామాన్లు కదలిపోతునా ్నయని, గోడలు పగుళ్లు వస్తున్నాయని గ్రామస్తులు భయాందోళనలకు గురవుతున్నారు. వెంటనే బ్లాస్టింగ్ ఆపకపోతే ప్రత్యక్ష పోరాటానికి దిగుతామని హెచ్చరించారు.

## జటావత్ జంకు దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ కోటి రెడ్డి

**పెద్దవూర, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** మండలంలోని చింతపల్లి తండాలోని మండల బీఆర్ఎస్ పార్ ్టీ అధ్యక్షులు జటావత రవినాయక్ తల్లి జటావత్ జంకు దశదిన కార్యక్రమంలో నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి పాల్గొని జటావత్ జంకు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమె ్మల్యే నోముల భగత్, మాజీ రాష్ట్ర అప్కాబ్ చైర్మన్ ఎడవెల్లి విజేందర్ రెడ్డి, ట్రైకర్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రామచందర్ నాయక్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోన విష్ణువర్ధన్ రావు, పెద్దవూర మాజీ ఎంపీపీ అనురాధ సుందర్‌రెడ్డి, పెద్దవూర తాజా మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య, జిల్లా నాయకులు పటేల్ రవి తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

*చింతలపాలెం సెప్టెంబర్ 30 ప్రభాతవార్త*

పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక ్కరు భాగస్వాములు కావాలని ప్రధానోపాధా ్యయులు ఎన్.శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని జడ్‌పిహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాలలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ తెలంగాణ ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలో స్కూల్ ఎర్త్ క్లబ్ - యంగ్ ఎర్త్ లీడర్ ప్రోగ్రామ్‌లో భాగంగా కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ బృందం ఆధ్వర్యంలో 6వ తరగతి నుండి 9వ తరగతి పిల్లలను తరగతికి ఇద్దరు చొప్పున స్కూల్ ఎర్త్ క్లబ్‌గా ఎన్నుకొని కమిటీలు వేశారు.పాఠశాలలో ఎక్కువ వయసు ఉన్న చెట్టుని మదర్ ట్రీగా ప్రకటించి దానికి పూజ కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిజిఆర్ మెంటార్ వ్యాయామ ఉపాధ్యాయులు ఉస్మాన్‌షేక్, ఉపాధ్యాయులు శ్రీనివాసాచారి, శ్రీను, సురేష్, ఫాతిమ, జ్యోతి, నిర్మలకుమారి, పద్మావతి, సరిత, సిఆర్పీ నాగయ్య, సిజిఆర్ జిల్లా ఇంఛార్జ్ మామిడి శంకరయ్య, ప్రోగ్రామ్ డైరెక్టర్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.




# పౌరులు హక్కులు, బాధ్యతలు తెలుసుకోవాలి

*చింతలపాలెం సెప్టెంబర్ 30 ప్రభాతవార్త*

పౌరులు హక్కులు, బాధ్యతలు తెలుసుకోవాలని చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ సైదిరెడ్డి సూచించారు. మండలపరిదిలోని శోభనాద్రిగూడెంలో సోమవారం జరిగిన సివిల్ రైట్స్‌డే కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రతి పౌరుడు తనకు రాజా ్యంగం కల్పించిన హక్కుల గురించి తెలుసుకోవాలని, హక్కుల వినియోగంలో చట్టాలు ఉపయోగించుకోవచ్చునని, చట్టాలు పౌరులకు రక్షణ కల్పించడం కోసమే అన్నారు. ఎంత మందికి చట్టాలపై అవగాహన ఉందని అంశాలను సమావేశంలో తెలుసుకున్నారు. దిశ యాప్, కొన్ని రకాల చట్టాలపై అవగాహన కల్పించారు. ఆపదలో ఉన్నవారికి యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఫోన్‌లో దిశ యాప్ ఉంటే పోలీసులు పక్కనే ఉన్నట్లు అన్నారు. ఆపద సమయంలో 100, 112కు ఫోన్ చేస్తే వెంటనే పోలీసుల సహాయం పొందవచ్చని, అందరు సక్రమంగా ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది,.పంచాయితీ కార్యదర్శి, పోలీసుల, గ్రామస్థులు పాల్గొన్నారు.



# రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించాలి : ఎమ్మెల్యే

*నాగారం 30 ప్రభాతవార్త*

రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందించాలని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ అన్నారు. సోమవారం నాగారం మండల కేంద్రంలో ఆగ్రో ఫెడ్ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫర్టిలైజర్ అండ్ ఫెస్టిసైడ్స్ షాపును ప్రారంభించి మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఆయన అన్నారు. ఈ సీజన్ నుండి రైతులు పండించిన పంటకు 500 రూపాయలు బోనస్ అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. జనవరి ఒకటో తారీఖు నుండి రేషన్ షాపుల ద్వారా ప్రజలకు సన్న బియ్యం అందజేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారని అన్నారు. రైతులు వరి పత్తితో పాటు చిరు ధాన్యాల వైపు మొగ్గు చూపాలని సూచించారు. రైతు రుణమాఫీ కింద నాగారం మండల పరిధిలో 45 కోట్ల 69 లక్షల పై చిలుకు రుణమాఫీ చేయడం గర్వించదగ్గ విషయమని అన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ముఖ్యమంత్రి ఫోటో పెట్టాలని ఆదేశించారు. నకిలీ విత్తనాలు అమ్మి రైతులను మోసం చేయవద్దని కోరారు. నాఫెడ్ సంస్థల ద్వారా అందే ప్రయోజనాలను రైతులకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బ్రహ్మయ్య, ఎంపిడిఓ ధారా శ్రీనివాస్, ఏవో కృష్ణకాంత్, ఏపిఎం శోభరాణి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, నియోజకవర్గ నాయకులు సుంకరి జనార్ధన్, మండల పార్టీ అధ్యక్షులు తొడుసు లింగయ్య, మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు యలమకంటి సోమయ్య, పిఏసిఎస్ చైర్మెన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కన్నెబోయిన వెంకటభిక్షం, అనంతుల వెంకటయ్య, కడారి సోమయ్య, సైదులు, నాఫెడ్ సంస్థ సిఈఓ మల్లేష్, చైర్మెన్ కోడికంటి సంధ్య, వైస్ చైర్మెన్ కుంభం లింగయ్య, డైరెక్టర్లు. రైతులు తదితరులు పాల్గొన్నారు.



# సివిల్ రైట్స్‌పై అవగాహన

*తిరుమలగిరి 30 ప్రభాతవార్త*

తిరుమలగిరి మున్సిపల్ కమిషనర్ మామిడి బుచ్చిబాబు ఆధ్వర్యంలో సివిల్ రైట్స్ డే సందర్భంగా స్థానిక 12వ వార్డులో ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల, మతాలకు సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి సమాన సాంఘీక అవకాశాలు, చట్టపరమైన రక్షణ కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ సివిల్ రైట్స్ డేను నిర్వహిస్తున్నారని అన్నారు. సివిల్ రైట్స్ అనేది ప్రభుత్వ చట్టాల ద్వారా ప్రతి ఒక్కరికి కల్పించే ప్రాథమిక హక్కు అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సంకేపల్లి జ్యోతి, డిప్యూటీ తహసీల్దార్ జాన్ మహ్మద్, హెడ్ కానిస్టేబుల్ రమేష్, వార్డు ఆఫీసర్ జీవన్, అంగన్‌వాడీ టీచర్, ఆశా వర్కర్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వయో వృద్ధుల దినోత్సవం

*నాగారం 30 ప్రభాతవార్త*

నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లా అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం ఘనంగా వయో వృద్ధుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వయో వృద్ధులను శాలువాలు పూలమాలతో సత్కరించారు. అనంతరం అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ప్రమీల మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తల్లిదండ్రులు మరియు వయో వృద్ధుల పట్ల గౌరవంగా మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సుమిత్ర, హరిత, సరస్వతి, లక్ష్మి, మంజుల తదితరులు పాల్గొన్నారు.



# రఘునాధపురంలో పోషణ మహా మీటింగ్

*రాజాపేట ప్రభాతవార్త:*



పోషణ మాసం సందరర్భంగా బొందుగుల సెక్టార్ పరిధిలో రఘునాథ్ పురంలో సోమవారం పోషణ్ మహా మీటింగ్‌ని ఏర్పాటు చేసారు.న గర్భిణీ బాలాంతలకు చిరుధాన్యాలు, పౌష్టికాహారము అంగన్వాడీ ఇచ్చే ఒక పూట సంపూర్ణ భోజనం బరువు తక్కువ ఉన్న పిల్లల తల్లిదండ్రులకు తీసుకునే ఆహారంపై అవగాహన కార్యక్రమం తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు ఆహార పదార్ధాలు తయారు చేసే విధానం కిషోర్ బాలికల ఎదుగుదల హ్యాండ్ వాష్‌పై అవగాహన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ అండాల్, ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ పెంటపర్తి మాధవరెడ్డి, రిటైర్డ్ ఎంఈఓ ఉపేందర్ రెడ్డి, బల్ల దామోదర్, మహేందర్ రెడ్డి, స్కూల్ టీచర్స్ అంగన్వాడీ టీచర్స్ రజిత ధోతి, వమాలక్ష్మి, సుజాత, సెక్టార్ టీచర్స్ గ్రామంలోని గర్భిణీ, బాలింతలు, ఆశలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జలయజ్ఞం చేస్తున్న బీర్ల ఐలయ్య

**-సైదాపూర్ వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు**

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



యదగిరిగుట్ట మండలం మల్లాపురం, సైదాపూర్ గ్రామాల చెరువులకు నీరు అందించే దిశగా జలయజ్ఞంలో భాగంగా చెరువులు, కాల్వలను పరిశీలించి అధికారులతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడారు. ముందుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సైదాపూర్ వీరభద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత మల్లన్న సాగర్ నుండి గండి చెరువు, సైదాపూర్ చెరువుకు నీరు విడిచిపెట్టాలని అధికారులతో మాట్లాడారు. కాల్వను సందర్శించారు. గండి చెరువుకు వెళ్లే కాలువ నుండి సైదాపూర్ గ్రామానికి వెళ్ళేందుకు మరొక కాల్వలను సొంత నిధులతో ఏర్పాటు చేసి సైదాపూర్ చెరువు నింపాలని అధికారులకు సూచించారు. అనంతరం మల్లాపూర్ గ్రామానికి వచ్చే కాల్వ వద్ద ప్రత్యేక పూజలు చేశారు

# దేవస్థాన ప్రచారాలు పునఃరుద్ధరణ

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*

యాదగిరిగుట్ట మున్సిపల్ పరిధిలో ఉన్నటువంటి 9వ వార్డులోని పాత గుట్ట స్థానికులు యాదగిరిగుట్ట అనుబంధ ఆలయం అయినటువంటి పాత లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం ఆలయ అభివృద్ధిలో భాగంగా దివ్యవాణి యందు వివిధ రూపాలలో ప్రకటనను నిలిపివేసారు, అప్పటి నుంచి పాతగుట్ట దేవస్థానంకు భక్తుల రద్దీ తగ్గిపోవడంతో స్థానికులు, వివిధ వ్యాపారస్తులు, ఆలయ అభివృద్ధికి చాలా ఇబ్బంది కలుగుతున్నదని, కావున దయచేసి పాత పద్ధతి ప్రకారం పాత గుట్ట ఆలయం గురించి ఇంతకుముందు మాదిరిగా ప్రకటనలు, వివిధ కార్యక్రమాలు చేసే మళ్లీ పాత గుట్ట ఆలయ పూర్వ వైభవం వచ్చే విధంగా కృషి చేయాలని, యాదగిరిగుట్ట దేవస్థానం కార్యనిర్వాహణ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అనిల్ కుమార్, స్థానికులు, వ్యాపారస్తులు, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# డీలర్ల సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌కి వినతి

**-రేషన్ దుకాణాల కొరకు ప్రభుత్వ స్థలం కేటాయించాలి**

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా రేషన్ డీలర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎలాగల రాజయ్య, రాష్ట్ర కార్యదర్శి కందుల శంకర్ ఆధ్వర్యంలో తమ సమస్యలను పరిష్కరించాలని సోమవారం జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణి సందర్భంగా వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. డీలర్లందరికీ రూ.5వేలు గౌరవవేతనం, క్వింటాలకు రూ.300 కమిషన్ చెల్లించాలని, అదేవిధంగా హెల్త్ కార్డులు మంజూరు చేసి, 10 లక్షల ఇన్సూరెన్స్‌తో పాటు బస్తాల దిగుమతి హమాలీ చార్జీలు ప్రభుత్వమే భరించాలని, కేంద్ర ప్రభుత్వం పెంచిన 20 పైసల కమిషన్ నుండి రాష్ట్ర ప్రభుత్వం పది పైసలు ఏప్రిల్ 2022 నుండి నవంబర్ 23 ఏరియర్స్ విడుదల చేయాలని, గ్రామంలో, పట్టణంలో ప్రభుత్వ స్థలంలో రేషన్ దుకాణం నిర్వహణకు స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ



కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కోయలగూడెం వెంకటేశ్, జిల్లా ఉపాధ్యక్షులు సూర్వి వెంకటేష్, ఐతరాజు యాదయ్య, జిల్లా కోశాధికారి ఎడ్ల దర్శన్ రెడ్డి, మన్నే యాదగిరి, యాకయ్య, సంజీవ రావు, సువర్ణ నర్సింహా రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శిలు పాల్గొన్నారు.

# రేషన్ కార్డు దరఖాస్తుపై ఎదురుచూపులు

ఆలేరు ప్రభాతవార్త:



రేషన్ కార్డు ప్రక్రియపై ప్రజలు ఏండ్ల తరబడి ఎదురుచూస్తున్నారని అంతర్జాతీయ మానవ హక్కుల కమీషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పటేల్ వంశీరెడ్డి అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలో స్థానిక ఎస్ఎస్‌సీ సెంటర్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావవేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకునేందుకు రేషన్ కార్డు తప్పనిసరిగా ఉండాలని, ఏండ్ల తరబడి కొందరు దరఖాస్తు చేసుకున్నప్పటికీ అవి పొందలేకపోయారు. రేషన్ కార్డులో ఎలాంటి మార్పులు ఉన్న దరఖాస్తుకు పరిమితమైంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత కొన్ని నెలల నుండి కాలయాపన జరుగుతుంది. నూతన కార్డు దరఖాస్తును అక్టోబర్ 2 నుండి ప్రారంభమైతదని ప్రకటనకే పరిమితమైతదా అనే ఆలోచనలో ప్రజలు చర్చిస్తున్నారు. దరఖాస్తు ప్రక్రియ సకాలంలో ప్రారంభించి వెంటనే కార్డు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పథకాలతో పాటు అన్ని దరఖాస్తులకు రేషన్ కార్డు జత చేయాల్సి ఉంటుంది. ప్రజలు ఇబ్బందులు తొలగించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.

# పట్టణంలో రోడ్డుపై ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించాలి

**-విద్యుత్ సమస్య పరిష్కరించాలి**

**-జిల్లా విద్యుత్ సూపరిండెంట్‌కు వినతి**

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

పట్టణ కేంద్రంలో రోడ్డుపై ఉన్న విద్యుత్ స్తంభాలతో అనేక ప్రమాదాలు పొంచి ఉన్న సమస్యను వెంటనే పరిష్కరించాలని సోమవారం బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఏవి కిరణ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండుల ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని ప్రిన్స్ కార్నర్ చౌరస్తా మెయిన్ రోడ్డులో నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పట్టణంలో గత ప్రభుత్వ మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి కృషితో మంజూరు చేసిన మెయిన్ రోడ్డు వెడల్పులో భాగంగా హై టెన్షన్ టవర్లను నిర్మించడం జరిగింది, కానీ పాత స్తంభాలను తొలగించి టవర్లపై వైర్లను వెంటనే బిగించాలని, తాతానగర్, ఓంకార్ నగర్, పహాడి నగర్, బంజారా హిల్స్ కాలనీలలో ఇండ్లపై గల హైటెన్షన్ వైర్లను మెయిన్ రోడ్డుపై మళ్లించాలని అన్నారు. అనంతరం భువనగిరి జిల్లా విద్యుత్ సూపర్ డేండింగ్ ఇంజనీర్




సుధీర్ కుమార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. గత 15 రోజుల క్రితం ఓంకార్ నగర్‌లో ఒక గృహ నిర్మాణ కార్మికుడు కరెంట్ షాక్‌తో మృతి చెందారని, గతంలో కూడా చాలామందికి కరెంటు షాక్‌కు గురై మరణించడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రచ్చ శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ పట్టణ, మండల నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యా వాలంటరీకి గౌరవ వేతనం అందజేత

**-శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్ పర్సన్ కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి**

మోటకొండూర్ ప్రభాతవార్త:



మోటకొండూర్ మండల పరిధిలోని ముతిరెడ్డిగూడెంలో గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సోమవారం శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్పర్సన్ కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి నాంచారి పేట గ్రామానికి చెందిన గంధమల్ల మౌనిక విద్యా వాలంటరీకి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.రజిత ఆధ్వర్యంలో గౌరవ వేతనాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత సమావేశంలో ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు విద్యార్థులు 70 మంది ఉన్నారని, టీచర్స్ ఇద్దరమే కాబట్టి కామకు కొంచెం విద్యావాలంటరీని ఏర్పాటు చేయాలని కోరగా వెంటనే స్పందించిన మేము విద్యావాలంటరీ పెట్టుకోమని మా ఫౌండేషన్ నుంచి 6 నెలలు విద్యా వాలంటరీ వేతనాన్ని అందజేస్తామని చెప్పడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధి కవి, రచయిత, గాయకుడు, చేయూత ఫౌండేషన్ చైర్మన్ వాకిటి రాంరెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గఫర్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఎం.సుభద్ర, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బొడిగే శాంతమ్మ, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మర్కుక్ ఆశ్రమం ఆధ్వర్యంలో రాజాపేటలో భజన

రాజాపేట ప్రభాతవార్త:

మర్కుక్ శ్రీ భావానంద స్వామివారి ఆశ్రమం ఆధ్వర్యంలో సోమవారం రాజాపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ప్రత్యేక పూజలు జరిగాయి. గీతా జయంతి ఉత్సవాలు జరిపిన ఏకైక మందిరం, కోరిన కోర్కెలు తీర్చే అతి పురాతన మహిమాన్విత శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శివరామకృష్ణ భజన మండలి వారిచే సోమవారం రాత్రి భజన శతకోటి హరే రామ నామ జప యజ్ఞం కార్యక్రమంలో భాగంగా సామూహిక నామస్మరణ ఉత్సాహంగా సాగింది. సామూహికంగా అత్యంత భక్తీ శ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో భజన జరిగింది. గంటసేపు జరుగగా ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో



పాల్గొన్నారు. భక్తులకు ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో బల్ల దామోదర్, బుడమ సత్యనారాయణ, బిర్రు శ్రీను, నంగునూరు రాజు, నాల్ల శేఖర్, కునూరు బిక్షపతి, సాయికిరణ్, సోమసాని చంద్రం, రేపాక భాగ్యలక్ష్మి, బిర్రు భాగ్యలక్ష్మి, చామకూర అరుణ, అమృత, శ్రీవాణి మణెమ్మ, మెరుగు ఆనందం, భద్రయ్య, కౌశిక్, భూమిక, కవిష్క భోగ లత, ఎక్కల దేవి సోమరాజు, మహిళలు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ట మూర్తులకు మంగళహారతి సమర్పించారు. భక్తులకు ఆశీర్వచనం చేసి తీర్ధ ప్రసాదాలను అందజేశారు.

# తాళ్లపల్లి వెంకటేష్ కుటుంబానికి రేగు సిద్దులు సాయం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రంలోని కొత్త కాలనీకి చెందిన తాళ్లపల్లి వెంకటేష్ మరణించగా కుటుంబానికి సోమవారం రేగు సిద్దులు 50 కిలోల బియ్యం అందజేసారు. ఈ కార్యక్రమంలో మిత్రులు సంఘం మధు, గోల్కొండ బిక్షపతి, తాళ్లపల్లి ప్రవీణ్, ఆగుళ్ల మహేష్, పురుషోత్తం, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



# జైశ్రీరామ్ ఫౌండేషన్ సాయం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట గ్రామం కొత్త కాలనీలో తల్లపల్లి వెంకటేష్ మృతి చెందగా సోమవారం కుటుంబనికి జైశ్రీరాం ఫౌండేషన్ రూ.5వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో గండ్ల నర్సింగరావు, సంగం వేణు, సంగం ఆంజనేయులు, పుల్లెయా, మార్క శివ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# రైతుల పక్షపాతి బీర్ల ఐలయ్య: అరవింద్ గౌడ్

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

ఆలేరు నియోజకవర్గానికి సాగు నీరు అందించే సంకల్పంతో ఎనలేని కృషి చేస్తూ రైతుల పక్షపాతిగా ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య నిలిచాడని యాదగిరిగుట్ట ఓబీసీ మోర్చా చైర్మన్ శిఖ అరవింద్ గౌడ్ అన్నారు. మల్లాపూర్‌లోని చెరువను సందర్శించిన బీర్ల ఐలయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, మర్యాదపూర్వకంగా అరవింద్ గౌడ్ సన్మానించారు. ఈ సందర్భంగా అరవింద్ మాట్లాడుతూ.. గత పాలకులు రైతులకోసం ఎన్నడూ ప్రజా సమస్యలు తీర్చిన పాపాన పోలేదు అని అన్నారు. ప్రతి సమస్య పరిష్కారం కోసం బీర్ల ఐలయ్య ఎనలేని కృషి చేస్తున్నారని, ఆలేరు నియోజకవర్గానికి బీర్ల ఐలయ్య లాంటి సేవకుడు దొరకడం ఆలేరు ప్రజల అదృష్టం అని అన్నారు. ఆలేరు నియోజకవర్గంలో ప్రతి చెరువును నింపడమే తన లక్ష్యంగా పెట్టుకొని మంత్రులతో సంప్రదిస్తూ, ప్రతిరోజు ప్రతి గ్రామంలో ఉన్న చెరువులను సందర్శించి, సాగునీటి జలాలను అందించడమే లక్ష్యంగా బీర్ల ఐలయ్య పని చేస్తున్నాడని తెలిపారు.